


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 421 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 14 మే 2025 | వెల : 4/-




## అపూర్వం.. అనూహ్యం.. అద్భుతం..

# వాయుసేనకు వందనం

- మరోసారి తెగించొద్దని పాకిస్తాన్‌కు లక్ష్మణరేఖ గీసి వచ్చారు
- ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ పోరాటపటిమను శ్లాఘించిన ప్రధాని మోదీ
- దాయాది నడిబోడ్డున బాంబులు పేల్చారు
- మీ మెరుపువేగం, కచ్చితత్వం శత్రువులను నిశ్చేష్టులను చేసింది
- భారతీయులంతా మీ పోరాటానికి ఉప్పొంగిపోయారు..
- ఇది ఎన్నటికీ తీర్చుకోలేని రుణం
- పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో వాయుసేన జవాన్లనుద్దేశించి ప్రసంగం

*ఇది నవయుగ భారతం. దేశం శాంతినే కోరుకుంటుంది. కానీ శాంతిమయ మానవత్వంపై దాడి చేస్తే ఊరుకోం. అవసరమైనప్పుడు సమరమూ చేస్తాం. యుద్ధక్షేత్రంలో శత్రువును ఎలా అణగదొక్కాలో భారత్‌కు బాగా తెలుసు. వాయుసేన వేగం, సత్తా చూసి పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు గడిపింది. సమరంలో నేరుగా పోరాడే దమ్ములేక వైమానిక స్థావరంలో పౌరవిమానాలను ముందు నిలిపి పాక్ వక్రబుద్ధిని ప్రదర్శించింది. అయినా వాయుసేన కచ్చితత్వంతో పాక్ సాయుధ సంపత్తి, వైమానిక స్థావరాలనే గురిచూసి కొట్టింది.*

3లో



## రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలి
- భారాస శ్రేణులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు
- రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని భారాస శ్రేణులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేటీఆర్ హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగకపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యంపై, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ ఉండబోతోందన్నారు. నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో పాటు ఇటీవల - మిగతా3లో

## వయ్యారి భామ.. నీ హంస నడక!

- పాతబస్తీలో మిస్ వరల్డ్ పోటీదారుల హెరిటేజ్ వాక్
- అరబ్బీ మార్ఫా సంగీతానికి స్టెప్పులేసిన అందగత్తెలు
- చార్మినార్‌ను ఆసక్తిగా తిలకించిన సుందరీమణులు
- లాడ్‌బజార్‌లో షాపింగ్..
- చౌమొహల్లా ప్యాలెస్‌లో విందు.. పాల్గొన్న సీఎం



హైదరాబాద్:

నిజాం వారసత్వ వైభవానికి, ఇప్పటికీ సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీకగా నిలుస్తున్న హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినార్ వద్ద వివిధ దేశాల సుందరీమణులు సందడి చేశారు. చార్మినార్‌ను ఆసక్తిగా తిలకించారు. ఫొటోలకు పోజులిచ్చారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌ల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెరిటేజ్ వాక్ ఉత్సాహంగా సాగింది. చార్మినార్ వద్ద, లాడ్‌బజార్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెడ్ కార్పెట్‌పై అందాల భామలు వయ్యారంగా నడుస్తూ స్థానికులను అలరించారు. వీరికి పాతబస్తీలో పాపులర్ అయిన అరబ్బీ మార్ఫా వాయిద్యాలతో స్వాగతం పలకగా..కొందరు మార్ఫా వాయిద్యాల సంగీతానికి అనుగుణంగా స్టెప్పులేశారు. అనంతరం లాడ్ బజార్‌కు వెళ్లారు. చుడీ బజార్ (గాజుల మార్కెట్)లో షాపింగ్ చేశారు. ప్రపంచ సుందరి పోటీల నేపథ్యంలో నగరానికి - మిగతా3లో

## ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలతో వెళ్తున్నా..

- నూతన సీజేఐ జస్టిస్ గవాయ్ పట్ల సంపూర్ణ విశ్వాసం ఉంది
- సుప్రీంకోర్టు విలువలు, ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తారు: చీఫ్ జస్టిస్ ఖన్నా
- ఘనంగా వీడ్కోలు




బంగ్లాలో అవామీలీగ్ పార్టీ నిషేధంపై

## భారత్ ఆందోళన

వివరాలు 2లో..

## 'దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు'

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం పథకం వరం



భద్రాద్రి కొత్తగూడెం

రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం పథకం వరం లాంటిదన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఈ మేరకు మాట్లాడారు. 'పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో పది ఏండ్లు గడిపింది. - మిగతా3లో

# అపూర్వం.. అనూహ్యం.. అద్భుతం..

# వాయుసేనకు వందనం

**న్యూఢిల్లీ:** దుష్టదేశ గగనతలాన్ని చీల్చుకుంటూ దూసుకెళ్లి ముష్కర మిన్నాగుల పుట్టలను నేలమట్టంచేస్తూ, దాయాదిదేశం యుద్ధం ఆపాలని కాళ్లబేరానికి వచ్చే స్థాయిలో శత్రువుల వైమానిక స్థావరాలను తుత్తునియలు చేసి తిరుగులేని ధైర్యసాహసాలను ప్రదర్శించిన భారత వాయుసేనను ప్రధాని మోదీ పొగడ్తల్లో ముంచెత్తారు. పాక్ సరిహద్దుకు కేవలం 100 కిలోమీటర్ల దూరంలోని పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరానికి స్వయంగా వెళ్లి అక్కడి వాయుసేన బలగాలపై ప్రధాని ప్రశంసల జల్లు కురిపించారు. వారి అసమాన పోరాట పటిమను భుజం తట్టి ప్రోత్సహించి పొగిడారు.తర్వాత అక్కడి ఎయిర్‌ఫోర్స్ జవాన్లనుద్దేశించి దాదాపు అరగంటపాటు ప్రసంగించారు. మరోసారి తెగించేందుకు దుస్సాహసం చేయొద్దని సరిహద్దు వెంట భారతవాయుసేన బలగాలు లక్ష్మణరేఖ గీశాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆదంపూర్ వైమానిక స్థావరంలోని భారత అత్యంత అధునాతన గగనతల రక్షణ వ్యవస్థ అయిన సుదర్శన చక్ర(ఎస్%-%400) మిస్సైల్ లాంఛర్లను ముక్కలుచెక్కలు చేశామని పాక్ పలికిన ప్రగల్భాలన్నీ ఉత్తమాటలని నిరూపిస్తూ మోదీ మంగళవారం ఆ ఎయిర్‌డిఫెన్స్ సిస్టమ్ ఎదుటే నిలబడి ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై జాతినుద్దేశించి ప్రసంగించిన మరుసటి రోజే మోదీ ఎయిర్‌ఫోర్స్‌నుద్దేశిస్తూ మాట్లాడటం గమనార్హం. త్రిశూలం చిహ్నంతో ఉన్న ఎయిర్ కమాండ్ క్యాప్ ధరించి భారత్ మాతా కీ జై అంటూ ప్రధాని ప్రసంగం ప్రారంభించారు.

### అనుపమాన పరాక్రమం

"పాక్ గడ్డపై మీరు చేసిన యుద్ధం అనుపమానం. అపూర్వం. అసాధారణం. అద్భుతం. పాకిస్తాన్ నడిబొడ్డున బాంబులు పేల్చారు. కేవలం 20%-%25 నిమిషాల్లో లక్ష్యాలను నేలమట్టంచేశారు. మీ మెరుపువేగం, కచ్చితత్వం శత్రువులను నిశ్చేష్టులను చేసింది. చూసుకునేలోపే ఛాతీని చీల్చేశాం. మీ పోరాటంతో ప్రతి ఒక్క భారతీయుడు గౌరవంతో ఉప్పొంగిపోయాడు. మేం మీకు రుణపడిపోయాం. ఇది ఎన్నటికీ తీర్చుకోలేని రుణం. ఊహకందనంతటి శక్తియుక్తుల్ని ప్రదర్శించి దేశానికి విజయం చేకూర్చిన మీ నుంచి ఆశీస్సులు తీసుకోవడానికే నేను వచ్చా.ఆపరేషన్ సిందూర్ ధాటికి ఇక లక్ష్మణరేఖ దాటొద్దని పాకిస్తాన్‌కు బాగా అర్థమైంది. తరచూ అణుబాంబులతో బెదిరించాలని చూస్తున్న దాయాదికి మన బలగాలు భారత్ మాతాకీ జై నినాదంలోని అపారశక్తిని బయటకు తీసి చూపారు. భారత్ మాతాకీ జై అనేది కేవలం నినాదం కాదు. దేశం కోసం తమ ప్రాణాలనైనా పణంగా పెడతామని బలగాలు చేసిన ప్రతిజ్ఞ. మన డ్రోన్లు, క్షిపణుల మోత పాక్ గడ్డపై ప్రతిధ్వనించిన ప్రతిసారీ పాకిస్తాన్ సైనికుల చెవుల్లో భారత్ మాతాకీ జై అనే నినాదమే మార్మోగింది. వాయుసేన శౌర్యం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. మన సైనిక, వాయు, నావికా దళాలకు నా సెల్యూట్" అంటూ మోదీ సెల్యూట్ చేశారు.

### కన్నేస్తే కనుమరుగు ఖాయం

"భారత గడ్డపై కన్నేస్తే తాము కనుమరుగు అవడం ఖాయమని ఉగ్రపోషకులకు ఆపరేషన్ సిందూర్ తర్వాత బాగా గుర్తుంటుంది. మీ పరాక్రమంతో ఆపరేషన్ సిందూరం నినాదం ప్రపంచమంతా మార్మోగుతోంది. శత్రువులు ఈ ఎయిర్‌ఫోర్స్‌ను నాశనంచేద్దామని కంకణం కట్టుకుని ఎడాపెడా దాడులు చేశారు. వాళ్ల ప్రయత్నాలను మీరు సులభంగా వమ్ముచేశారు. మన వైమానిక స్థావరాలు, రక్షణ మౌలిక సదుపాయాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వాళ్ల 9 కీలక ఉగ్రస్థావరాలను సమాధులుగా మార్చేశాం. 100 మందికిపైగా ముష్కరులను మట్టుపెట్టాం. పాక్‌కు చెందిన ఎనిమిది సైనిక స్థావరాలను నాశనం చేశాం. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారత్ గీసిన లక్ష్మణరేఖ ఇప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.

### ధర్మ సంస్థాపనకు యుద్ధం

"ధర్మ సంస్థాపనే లక్ష్యంగా శత్రు సంహారం కోసం ఆయుధం చేతబట్టి యుద్ధంచేయడం భారతీయుల సంప్రదాయం. మన అక్కచెల్లెళ్ల, కుమార్తెల పసుపు కుంకుమలు, సిందూరాన్ని తుచ్ఛమైన ముష్కరులు తుడిచేయగానే మనం వాళ్ల నట్టింట్లోకి వెళ్లి మరీ నాశనం చేశాం. కనీసం పారిపోయే అవకాశం కూడా ఇవ్వలేదు. పహల్గాంలో వాళ్లు దొంగదెబ్బ తీస్తే మనం మాత్రం నేరుగా వెళ్లి, ఎదురునిలిచి పోరాడాం. పాకిస్తాన్ సైన్యం చంకనెక్కి భద్రంగా ఉండొచ్చని ఇన్నాళ్లు ఉగ్రవాదులు భావించారు. కానీ మన బలగాలు ఇక పాక్‌లో ఉగ్రవాదానికి సురక్షిత స్థలమంటూ ఏదీ లేదని నిరూపించాయి.

సూర్యోదయం వేళ మీ సుందర దర్శనం చేసుకునేందుకే నేను ఇక్కడికొచ్చా. మీరు ఈ తరానికే కాదు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాతలు. మరోసారి సాహసిస్తే నాశనం, వినాశనం అని శత్రువులకు సందేశం ఇచ్చారు. భారత్ మాతాకీ జై అన్నప్పుడల్లా భయంతో శత్రువుల గుండెలు జారిపోయాయి. పరాక్రమవంతుల అడుగులతో నేల కూడా పులకిస్తుంది. అంతటి ధైర్యవంతులను నేరుగా చూడటంతో జన్మ ధన్యమవుతుంది. ఆ భాగ్యం కోసమే నేను ఇక్కడికొచ్చా. వీరుల నేలపై నిలబడి ఇప్పుడు నేను ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ, బీఎస్ఎఫ్‌లోని యోధులకు సలామ్ చేస్తున్నా. మీ వీరత్వంతో ఆపరేషన్ సిందూర్ నినాదం నేల నలుచెరుగులా ప్రతిధ్వనిస్తోంది" అంటూ బలగాలను మోదీ పొగిడారు.

### త్రికరణ శుద్ధితో..

"ఇప్పుడు భారత్ మూడే సూత్రాలతో ముందుకెళ్తోంది. ఒకటి.. ఉగ్రదాడి జరిగితే మనదైన శైలిలో సమయం చూసి దీటుగా బదులిస్తాం. రెండు.. అణుబాంబులకు భయపడేదే లేదు. మూడు.. ఉగ్రవాదాన్ని పెంచిపోషించే వాళ్లను, ఉగ్రవాదాన్ని జాతీయవాదంగా మార్చేసిన ప్రభుత్వాలను ఇకపై భారత్ వేర్వేరుగా చూడబోదు" అని మోదీ స్పష్టంచేశారు. ఆదంపూర్ ఎయిర్‌బేస్ అనేది దేశంలోని రెండో అతిపెద్ద వైమానిక స్థావరం. ఇక్కడ అత్యంత అధునాతన రఫేల్, మిగ్%-%29 యుద్ధవిమానాల స్క్వాడ్రన్ దళాలు ఉంటాయి. 1965, 1971 యుద్ధాల్లోనూ ఆదంపూర్ వైమానిక స్థావరం అత్యంత కీలకపాత్ర పోషించింది.

### మానవ యుక్తి.. మెషీన్ శక్తి

"వాయుసేన ప్రయోగించిన డ్రోన్లు, క్షిపణుల వేగం, సత్తా చూసి పాకిస్తాన్ నిద్రలేని రాత్రులు గడిపింది. సమరంలో నేరుగా పోరాడే దమ్ములేక వైమానికస్థావరంలో పౌరవిమానాలను ముందు నిలిపి పాక్ తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. అయినాసరే మన వాయుసేన అత్యంత కచ్చితత్వంతో పాక్ సాయుధ సంపత్తి, వైమానిక స్థావరాలనే గురిచూసి కొట్టింది. అమాయక పౌరులకు ఏ హానీ తలపెట్టలేదు. ఒక్క పౌరవిమానాన్నీ మీరు ధ్వంసంచేయలేదు. ఈ విషయంలో నేను నిజంగా గర్వపడుతున్నా. దాడుల్లో మీరు శత్రు స్థావరాలు, ఉగ్రశిబిరాలనే కాదు మరోసారి దుస్సాహసం చేయాలనే దుర్బుద్ధినీ దెబ్బతీశారు.

గగనతల, భూతల యుద్ధ వ్యవస్థల మధ్య అద్భుతమైన సమన్వయం సాధించారు. మానవ యుక్తిని మెషీన్ శక్తిని చక్కగా మేళవించారు. మీరు భారత్ మాతా కీ జై అన్న ప్రతిసారీ శత్రువుల వెన్నులో వణుకుపుట్టింది. మీ సారథ్యంలో దేశీయ తయారీ ఆకాశ్ మిస్సైళ్లు, అధునాతన సుదర్శన చక్ర(ఎస్%-%400) వ్యవస్థలు శత్రు దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా మీరు దేశ ఆత్మవిశ్వాసం, సమైక్యత, ప్రతిష్టను నూతన శిఖరాలపై నిలిపారు. అణుబూచికి ఏమాత్రం భారత బలగాలు బెదరవని నిరూపించారు. మన శక్తియుక్తుల ముందు పాకిస్తాన్ అన్ని డ్రోన్లు, యూఏవీలు, క్షిపణులన్నీ దిగదుడుపే. నమ్మశక్యంకాని రీతిలో రణతంత్రం ప్రదర్శించారు. గత దశాబ్దకాలంలో అత్యంత అధునాతన సమర సాంకేతికతలన్నింటినీ మన బలగాలు అందిపుచ్చుకున్నాయి. టెక్నాలజీ వాడకంలో, యుద్ధం వచ్చినప్పుడు ఎలా వినియోగించుకోవాలో మీకు బాగా తెలుసు. రియల్ గేమ్‌లో మీరు అదరగొట్టారు. మీరు ఆయుధాలతో మాత్రమే యుద్ధం చేయలేదు. భారత్ ఇప్పుడు డ్రోన్లు, డేటా, టెక్నాలజీ సహిత రణాల్లో రాటుదేలింది. మీరు దమ్ము చూపించి శత్రువులను దుమ్ములో కలిపేశారు" అని మోదీ అన్నారు. మహారాణా ప్రతాప్ అశ్వమైన చేతక్ చూపిన తెగువ, సాహసం ఇప్పుడు మన ఆధునిక యుద్ధవిమానాలకు పాటవానికి సరిగ్గా సరిపోతుంది అంటూ నాటి వచనాలను మోదీ గుర్తుచేశారు. "కదలికల్లో నైపుణ్యం కనబరిచాయి. మెరుపువేగంతో దూకుడు చూపాయి. శత్రుసైన్యం మధ్యల్లోంచే శ్రస్తాలు సంధించాయి" అని మోదీ ఆ వచనాలను వల్లెవేశారు.

### శాంతంగా ఉంటాం.. సమరమూ చేస్తాం

"ఇది నవయుగ భారతం. దేశం శాంతినే కోరుకుంటుంది. శాంతంగా ఉంటాం. శాంతిమయ మానవత్వంపై దాడి చేస్తే ఊరుకోం. యుద్ధ క్షేత్రంలో శత్రువును ఎలా అణగదొక్కాలో భారత్‌కు బాగా తెలుసు. శాంతంగా ఉంటాం. అవసరమైనప్పుడు సమరమూ చేస్తాం. ఆపరేషన్ సిందూర్ అంటే పోరాటానికి పెట్టుకున్న పేరు కాదు. భారత విధాననిర్ణయ పతాక. దృఢ సంకల్పానికి, శక్తిసామర్థ్యాలకు ప్రతీక. శాంతిమయ జీవనం సాగించాలని ప్రపంచానికి బోధించిన బుద్ధుని నేల మాత్రమేకాదు శత్రువులను చీల్చి చెండాడిన గురు గోవింద్ సింగ్ లాంటి వీరపరాక్రముల పవిత్రభూమి" అని అన్నారు.

# ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలతో వెళ్తున్నా..

**న్యూఢిల్లీ:** న్యాయ వ్యవస్థలో సుదీర్ఘకాలం పనిచేసి ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు సొంతం చేసుకున్నానని జస్టిస్ సంజీవ్ ఖన్నా సంతోషం వ్యక్తంచేశారు. జీవితాంతం ఈ జ్ఞాపకాలు తనకు తోడుగా ఉంటాయని చెప్పారు. తన సహచర న్యాయమూర్తులు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియడంతో మంగళవారం ఆయనకు లాంఛనంగా వీడ్కోలు పలికారు. సుప్రీంకోర్టులో నిర్వహించిన సెర్మోనియల్ బెంచ్‌లో జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సంజయ్ కుమార్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ లాయర్ కపిల్ సిబల్ తదితరులు పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థకు జస్టిస్ సంజీవ్ ఖన్నా అందించిన సేవలను వక్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రసంగించారు. నూతన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెప్పారు. సుప్రీంకోర్టు విలువలు, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలను ఆయన చక్కగా పరిరక్షిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. తనకు ఇన్నాళ్లూ అతిపెద్ద మద్దతుదారుడిగా నిలిచారని కొనియాడారు. జస్టిస్ గవాయ్ నాయకత్వాన్ని ఎంతగానో విశ్వసిస్తున్నానని, రాజ్యాంగ విలువల పట్ల ఆయన అంకితభావం తిరుగులేనిదని వెల్లడించారు. తాము దాదాపు ఒకేసారి న్యాయమూర్తులుగా పదోన్నతి పొందామని, కొలీజియంలో కలిసి పనిచేశామని చెప్పారు. తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ అద్భుతమైన సేవలు అందిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

### ఖన్నాతో కలిసి పనిచేయడం గొప్ప గౌరవం

సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా అందించిన సేవలను జస్టిస్ బి.ఆర్.గవాయ్ కొనియాడారు. ఇది వీడ్కోలు కాదని, ఒక మార్పు మాత్రమేనని చెప్పారు. జస్టిస్ ఖన్నా వృత్తి జీవితం



ఈరోజుతో ఆగిపోవడం లేదని, మరొకదానికి ఇది ఆరంభమని వివరించారు. జస్టిస్ ఖన్నా ఆలోచల్లో స్పష్టత, నైతికత, ప్రాథమిక హక్కుల పరిరక్షణ పట్ల అంకితభావం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఆయన ఇచ్చిన తీర్పులన్నీ రాజ్యాంగ విలువలతో కూడి ఉన్నాయని చెప్పారు. జస్టిస్ ఖన్నాతో ఇన్నాళ్లూ కలిసి పనిచేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని వ్యాఖ్యానించారు. జస్టిస్ ఖన్నా తమకు స్ఫూర్తిప్రదాత అని పేర్కొన్నారు. అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి మాట్లాడుతూ... జస్టిస్ ఖన్నా న్యాయస్థానాల విలువ, గౌరవం ఎన్నోరెట్లు పెంచారని ప్రశంసించారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం జస్టిస్ ఖన్నా సేవలను గుర్తుచేసుకున్నారు. కపిల్ సిబల్ మాట్లాడుతూ... ఈ వారం దేశంలో ఇద్దరు గొప్ప వ్యక్తులు పదవీ విరమణ చేశారని చెప్పారు. క్రికెటర్ విరాట్ కోహ్లీతోపాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా రిటైర్ అవుతున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్(ఎస్సీబీఏ) ఆధ్వర్యంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాకు మంగళవారం వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కపిల్ సిబల్ ప్రసంగించారు. రెండు దశాబ్దాలపాటు న్యాయమూర్తిగా సేవలందించిన జస్టిస్ ఖన్నా న్యాయం పట్ల తిరుగులేని అంకితభావం కనబర్చారని చెప్పారు.

## బంగ్లాలో అవామీలీగ్ పార్టీ నిషేధంపై భారత్ ఆందోళన

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ పార్టీని నిషేధించడంపై భారత్ ఆందోళన తెలిపింది. ప్రజాస్వామ్య స్వేచ్ఛను బలహీన పరిచే ఇబ్బందికర పరిణామంగా దీనిని పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారంనాడిక్కడ మీడియాతో జరిపిన సమావేశంలో మాట్లాడుతూ, సరైన ప్రక్రియను పాటించకుండా అవామీ లీగ్‌పై నిషేధం విధించడం ఆందోళన కలిగించే పరిణామమని చెప్పారు. ప్రజాస్వామ్య హక్కులను, రాజకీయ పార్టీలకున్న అవకాశాన్ని కుదించడం సహజంగానే ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు ఆందోళన కలిగించే విషయమని అన్నారు. బంగ్లాదేశ్‌లో సాధ్యమైనంత త్వరగా స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేందుకు భారత్ మద్దతిస్తుందని చెప్పారు. సవరించిన ఉగ్రవాద చట్టం కింద..

బంగ్లాదేశ్‌లోని సుదీర్ఘ చరిత్ర ఉన్న రాజకీయ పార్టీ అవామీ లీగ్. 1971లో దేశ స్వాతంత్ర్య పోరాటానికి ఆ పార్టీ సారథ్యం వహించింది. సవరించిన ఉగ్రవాద చట్టం కింద గత సోమవారంనాడు ఈ పార్టీని అధికారికంగా నిషేధించారు. మహమ్మద్ యూనిస్ సారథ్యంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్, దాని అనుబంధ సంస్థలపై నిషేధం వేటు వేసింది. గతేడాది షేక్ హసీనాను పదవీచ్యుతురాలిని చేయడానికి కారణమైన సామూహిక నిరసనలపై తీవ్ర అణిచివేతకు హసీనా పాల్పడ్డారన్నది ఆమె మీదున్న ప్రధాన ఆరోపణ. ఈ అణిచివేతకు సంబంధించి బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ-బీజీ) తీర్పు ఇచ్చేంత వరకూ హసీనా పార్టీపై ఉన్న నిషేధం అమల్లో ఉంటుందని మహమ్మద్ యూనిస్ తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది.

## పహల్గాం సుత్రాధారి హతం...

**శ్రీనగర్ :** భారత భద్రతా దళాలు ఆపరేషన్ కెల్లర్ ను ప్రారంభించాయి. పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా ప్రాక్సీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ చీఫ్ షాహిద్ కుట్టాయ్, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్ జిల్లాలో భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు సమాచారం. 'ఆపరేషన్ కెల్లర్' లో మరో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారు.షాహిద్ కుట్టే 2024లో బీజేపీ సర్పంచ్ హత్య, డానిష్ రిసార్ట్‌పై దాడి , యు కుల్గామ్‌లో టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది హత్య వంటి ఘటనల్లో పాల్గొన్నాడు. చనిపోయిన మరో ఉగ్రవాదిని అద్నాన్ షఫీగా గుర్తించారు. అతను ుఖీఈ , ఒమ యొక్క టాప్ కమాండర్, షోపియాన్‌లోని వందమా నివాసి. హారిస్ నజీర్ మరోటెర్రరిస్టు హతమయ్యాడు. పుల్వామాకు చెందిన ఈ ఉగ్రవాది కూడా ుఖీఈ/ఒమతో సంబంధం కలిగి ఉన్నాడు. రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు షోకల్ కెల్లర్‌లో ఉగ్రవాదుల ఉనికిపై ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఉదయం షోపియాన్‌లో ఉగ్రవాదుల కదలికలు గుర్తించిన భారత బలగాలు అప్రమత్తమయ్యాయి. షోపియాన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఒకరు అని తేలింది. షోపియాన్‌లోని కెల్లర్ అడవి ప్రాంతంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సమయంలో టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. దాంతో అప్రమత్తమైన బలగాలు ఎదురుకాల్పులు జరపగా కొందరు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో ఇంకా దళాలు ఉగ్రవాదుల వేట చేపట్టాయి. ఆ ప్రాంతంలో ఏమైనా బాంబులు అమర్చరా అని తనిఖీలు చేపట్టారు. ఇటీవల పహల్గాం ఉగ్రదాడి.. అనంతరం భారత్, పాక్ మధ్య ఉద్రిక్తత్తల నేపథ్యంలో పలు ప్రాంతాల్లో భారత ఆర్మీ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఉగ్రవాదుల ఏరివేతకు అన్ని చర్యలు చేపట్టింది. అనుమానస్పదంగా కనిపించిన వారిని సైతం వివరాలు ఆరా తీసి, తనిఖీలు కొనసాగిస్తు?న్నారు.పహల్గాం ఉగ్రవాద దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదుల పోస్టర్లను భద్రతా సంస్థలు ఏర్పాటు చేశాయి. షోపియాన్‌లోని వివిధ ప్రాంతాలలో కనిపించిన ఈ పోస్టర్లు 2019లో పుల్వామా తరువాత కాశ్మీర్ లోయలో జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదుల గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 20 లక్షల బహుమతిని ఇస్తామని ప్రకటించారు. ఉగ్రవాదుల సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఏ భయం లేకుండా తమకు సమాచారం ఇవ్వాలని అధికారులు హామీ ఇచ్చారు. ఉగ్రవాదులందర్నీ తుడిచి పెట్టేలా ఆపరేషన్ కెల్లర్ నిర్వహిస్తున్నారు.

## భారత్ వెనక్కి తగ్గదు...

## మారణహోమం చేసి తీరతాం

**శ్రీనగర్ :** పరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసిన భారత క్షిపణుల ఖచ్చితత్వం , సామర్థ్యం కారణంగా భారతదేశం పాకిస్తాన్ సైన్యాన్ని వారి స్వంత గడ్డపై దుమ్ము దులిపిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. పాకిస్తాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులు ఇచ్చిందన్నారు. ప్రధానమంత్రి మోదీ హఠాత్తుగా అదంపూర్ ఎయిస్ బేస్‌కు వెళ్లారు. తాము ఉదంపూర్ ఎయిర్ బేస్ ను ధ్వంసం చేశామని పాకిస్తాన్ ప్రకటించుకుంది. అక్కడ ఉన్న ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ూ 400 ను ధ్వంసం చేశామని చెప్పుకుంది. కానీ అవి చెక్కు చెదరలేదని మోదీ పర్యటనతో తేలిపోయింది. రక్షణ శాఖకు చెందిన విమానం ఎయిర్ బేస్ లో ల్యాండ్ అయిది. అలాగే మోదీ ప్రసంగించేటప్పుడు బ్యాక్ గ్రౌండ్ లో ఎస్ 400 కనిపించింది. ఇదంతా వ్యూహాత్మకంగా చేశారని ..పాక్ ఫేక్ ప్రచారాన్ని తిప్పికొట్టడానికి ఇలా ప్లాన్ చేశారని భావిస్తున్నారు. మరో వైపు ఉదం పూర్ తో సైనికులతో మోదీ సరదాకా గడిపారు. ప్రసంగం?ల భారత సాయుధ దళాలను ప్రశంసిస్తూ "మీరు వారిపై నేరుగా దాడి చేశారు. మీరు ప్రధాన ఉగ్రవాద స్థావరాలను నాశనం చేశారు. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలు తుడిచిపెట్టేశారు. వంద మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు" అని ప్రశంసించారు. పాకిస్తాన్ డ్రోన్‌లు, జంఎలు, విమానాలు, మిస్సైళ్లను భారతదేశ శక్తివంతమైన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు విఫలమయ్యాయని మోదీ హైలైట్ చేశారు. అదంపూర్ ఎయిర్ బేస్‌తో సహా ఇతర ఎయిర్ బేస్‌లపై పాకి స్తాన్ బహుసార్లు దాడి చేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఈ దాడులు చేయలేకపోయారని గుర్తు చేశారు. దేశంలోని అన్ని ఎయిర్ బేస్‌ల నాయకత్వానికి మరియు ప్రతి ఎయిర్ వారియర్‌కు హృదయపూర్వక ప్రశంసలు తెలిపారు. "మీ శౌర్య కథలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. భారత సైన్యం, వైమానిక దళం మరియు నావికా దళ సైనికులకు నా సెల్యూట్" అని మోదీ అన్నారు. భారత సైనికులు "భారత్ మాతా కీ జై" అనే నినాదాన్ని యుద్ధభూమిలో , మిషన్‌లలో గట్టిగా పలికినప్పుడు, శత్రువుల గుండెలు కంపించాయని మోదీ అన్నారు. భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదన్నారు. ఇది ప్రతి సైనికుడు తన జీవితాన్ని దేశానికి అంకితం చేసే ప్రతిజ్ఞ అని తెలిపారు. మేము ఇంట్లోకి చొచ్చుకొని మారణ హోమం చేస్తాము, శత్రువుకు తప్పించుకునే ఒక్క అవకాశం కూడా ఇవ్వము అని మోదీ గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదులు ఆధారపడిన పాకిస్తాన్ సైన్యాన్ని భారత సైన్యం, వైమానిక దళం , నావికా దళం ఓడించాయని మోదీ సంతృప్తి వ్యక్తం చేసారు. "మా డ్రోన్‌లు శత్రు కోట గోడలను ధ్వంసం చేసినప్పుడు, మా మిస్సైళ్లు ఝుంకార శబ్దంతో లక్ష్యాన్ని చేరుకున్నప్పుడు, శత్రువు 'భారత్ మాతా కీ జై' శబ్దాన్ని వింటాడు. మేము రాత్రిపూట కూడా సూర్యుడిని వెలిగించినప్పుడు, శత్రువు 'భారత్ మాతా కీ జై'ని చూస్తాడు" అని ఆయన కవితాత్మకంగా చెప్పారు. మోదీ ఆపరేషన్ సిందూర్‌ను దేశంలోని ప్రతి తల్లి, సోదరి మరియు కుమార్తెకు అంకితం చేశారు. "మా సోదరీమణుల సిందూరాన్ని తొలగించడానికి శత్రువు చెల్లించే ధరను ఇప్పుడు ప్రతి ఉగ్రవాది తెలుసుకున్నాడు" అని ఆయన అన్నారు. "భారతదేశం బుద్ధుడి భూమి మాత్రమే కాదు, గురు గోబింద్ సింగ్ జీ యొక్క భూమి కూడా అని మోదీ పేర్కొన్నారు, శాంతి , ధైర్యం రెండింటినీ సమన్వయాన్ని భార్త చేస్తుందన్నారు. మోదీ అదంపూర్ పర్యటన పాకిస్తాన్ దాడుల తర్వాత ఎయిర్ బేస్‌లో సైనికుల ధైర్యాన్ని పెంచడానికి , పాకిస్తాన్ తప్పుడు ప్రచారాన్ని (ూ-400 రక్షణ వ్యవస్థ ధ్వంసం న) ఖండించడానికి ఉద్దేసించారని అనుకోవచ్చు. ఎయిర్ బేస్‌లో ఓఱఉ-29 జెట్ , ూ-400 వ్యవస్థ దృశ్యాలు పాక్ ఫేక్ చేసిందని తెలిపింది. ఈ సందర్భంగా "భారత్ మాతా కీ జై" , "వందే మాతరం" నినాదాలు అదంపూర్ ఎయిర్ బేస్‌లో మారుమోగాయి,

## పాకిస్తాన్ కు అంతులేని నష్టం జరిగింది

**లాహోర్ :** పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా భారత బలగాలు గత వారం పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(ఖూఖ)లో 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి విజయవంతంగా నేలమట్టం చేశాయి. అనంతరం పాక్ డ్రోన్ దాడులు, క్షిపణి దాడులకు ప్రయత్నించగా భారత సైన్యం దుమ్మురేపింది. పాక్ నుంచి వచ్చిన వాటిని వచ్చినట్లు గాల్లోనే పేల్చివేసి విజయం సాధించింది. అంతటితో ఆగకుండా పాక్‌లోని పలు నగరాల్లో ఎయిర్ బేస్ కేంద్రాలపై భారత్ చేసిన దాడుల్లో తమకు నష్టం జరిగిందని పాకిస్తాన్ ఎట్టకేలకు అంగీకరించింది. భారత బలగాలు చేసిన ఆపరేషన్ సింధూర్ ప్రతీకార దాడుల్లో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని పాక్ ఒప్పుకుంది. ఆ దాడుల్లో మరో 78 మంది పాక్ సైనికులు గాయపడ్డారని స్పష్టం చేసింది. ఐదుగురు పాక్ ఆర్మీ, ఆరుగురు ఎయిర్ ఫోర్స్ సైనికులు ప్రాణాలు కోల్పోయారని పాక్ తొలిసారి ఒప్పుకుంది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో బైసరన్ లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడిలో ఓ నేపాలీ సహా 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దానిపై త్రివిధ దళాధిపతులతో సుదీర్ఘంగా చర్చించిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌కు రూపకల్పన చేసింది. మే 6-7 రాత్రి పాకిస్తాన్, పీఓకే లోని 9 ఉగ్రవాద శిబిరాలపై క్షిపణి, డ్రోన్ దాడులు చేసి వాటిని నేలమట్టం చేశాయి. భారత బలగాలు చేసిన ఆ దాడుల్లో కనీసం 100 మంది ఉగ్రవాదులు మరణించారని భారత బలగాలు ప్రకటించాయి. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం ఇదే విషయాన్ని వెల్లడించారు. ఉగ్రవాదుల ఏరివేత, అంతానికి చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని లక్ష్యం పూర్తయ్యే వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.భారత్ ఉగ్రస్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని, ఆర్మీ జోలికిగానీ, పాక్ ప్రజలను టచ్ చేయలేదని స్పష్టం చేసినా పాక్ పెడచెవిన పెట్టింది. మే 7 నుంచి మే 10 తేదీల మధ్య పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో భారతదేశంపై దాడికి ప్రయత్నించి నవ్వులపాలు అయింది. పాక్ నుంచి వచ్చిన డ్రోనల్లు, క్షిపణులతో పాటు ఫైటర్ జెట్స్ ను సైతం భారత బలగాలు ఎస్ 400 సాయంతో కూల్చేశాయి.

సూర్య



# హాట్ టాపిక్‌గా మారిన దామోదర


**మెదక్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాఫిగ్గా మారాయి. తాను కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కాకపోయినా? తనకు ఏం సంబంధం లేకపోయినా జగిత్యాల రాజకీయంపై దామోధర రియాక్ట్ కావడం చర్చనీయాంశంగా మారింది. ఆల్ ఆఫ్ సడెన్ గా జగిత్యాల జిల్లా పర్యటనకు వెళ్లారు మంత్రి దామోధర రాజనర్సింహ. ధర్మపురిలో ఏదో మొక్కు తీర్చుకున్న ఆయన.. జగిత్యాల వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో రివ్యూ చేశారు.ఆ తర్వాత నేరుగా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతవరకు అంతా బాగానే ఉన్నా.. జీవన్ రెడ్డి నివాసంలో మంత్రి మాట్లాడుతూ? కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి పెద్ద అసెట్ అని..అసలు సిసలైన కాంగ్రెస్ వాది అంటూ కామెంట్స్ చేశారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అత్యంత సీనియర్ నేతని..పార్టీలో ఆయన గౌరవాన్ని కాపాడేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానంటూ చేసిన కామెంట్స్ ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.మంత్రి దామోదర రాజనర్సింహా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు ఇంచార్జ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కరీంనగర్ జిల్లా రాజకీయాలతో ఆయనకు ఏం సంబంధం లేదు. అయితే రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లాకు వెళ్లిన మంత్రి?మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అంతేకాదు.. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ సిచువేషన్ సెన్సిటీవ్ గా ఉన్నప్పటికీ? జీవన్ రెడ్డికి మద్దతుగా ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు.అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుంచే అక్కడ సీనియర్‌నేత మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య పరిస్థితి ఉప్పు, నిప్పులా మారింది. ఇద్దరు నేతల మధ్య మాటలయుద్ధం రోజు రోజుకు తారాస్థాయికి చేరుతోంది. ఇద్దరి మధ్య పచ్చిగడ్డి భగ్గుమనేలా పరిస్థితి తయారైందట. ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర జీవన్‌రెడ్డికి మద్దతుగా కామెంట్స్ చేయడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అసలు జీవన్ రెడ్డి విషయంలో



ఇన్ని రోజుల తర్వాత మంత్రి దామోదర ఇప్పుడే ఎందుకిలా కామెంట్స్ చేశారన్నదానిపై రకరకాల ఊహాగానాలు విన్పిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కొంత కాలంగా చేస్తున్న కామెంట్స్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని ఇరుకున పెట్టే విధంగా ఉంటున్నాయనే చర్చ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది. పార్టీ ఫిరాయింపులతో పాటు తరచూ ఏదో ఒక ఇష్యూపై జీవన్‌రెడ్డి కామెంట్స్ చేస్తున్నారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు పార్టీలో ముఖ్యమైన నేతలు కూడా జీవన్‌రెడ్డి విషయంలో అంటీముట్టనట్టే వ్యవహరిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇన్నాళ్లు జీవన్ రెడ్డి విషయంలో ఎప్పుడూ స్పందించని దామోధర ఇప్పుడు ఆయనను వెనుకేసుకొస్తూ మాట్లాడ్డం వెనుక మరేదో ఉందనే టాక్ నడుస్తోంది. ఈ మధ్య జరిగిన ఐఏఎస్ బదిలీల విషయంలో ఆరోగ్య శాఖలోని ఇద్దరు అధికారులను మంత్రికి సంబంధం లేకుండా బదిలీ చేశారనే చర్చ నడుస్తోంది. అప్పటినుండి రగిలిపోతున్న దామోధర? ఇప్పుడిలా రియాక్ట్ అయ్యారనే టాక్ విన్పిస్తోంది.అయితే కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డికి, ఎమ్మెల్యే సంజయ్ కి మధ్య అస్సలు పొసగడంలేదని బహిరంగ రహస్యమే. సీఎం రేవంత్ రెడ్డి మనిషిగానే ఎమ్మెల్యే సంజయ్ కి ముద్ర పడింది. సంజయ్ సైతం నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం నేరుగా సీఎంనే సంప్రదించి నిధులను మంజురు చేయించుకుంటున్నారట.అయితే సంజయ్ కుమార్ కి, జీవన్ రెడ్డికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరిన ఇలాంటి పరిస్థితుల్లో మంత్రి దామోదర చేసిన కామెంట్స్ ఇప్పుడు కాకపుట్టిస్తున్నాయి. దీనిపై సంజయ్ కుమార్ వర్గం అసహనం వ్యక్తం చేస్తుండగా?అటు సీయం రేవంత్ ఈ అంశంపై ఎలా రియాక్ట్ అవుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# అందుబాటులోకి జీహెచ్‌ఎంసీ యాప్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగర జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. జనాభా తోపాటు.. సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. మై జీహెచ్‌ఎంసీ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేశారు. పలు సేవలను అందిస్తున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజల కోసం జీహెచ్‌ఎంసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలు రకాల పౌర సేవలను అందించడానికి 'మై జీహెచ్‌ఎంసీ' మొబైల్ యాప్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా అందించే సేవలను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. నగర పౌరులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని.. అరచేతి నుంచే సేవలను పొందాలని సూచించారు..ఈ యాప్ ద్వారా పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, ఆరోగ్యం, వీధి దీపాలు, మురుగునీటి సమస్య, రహదారులను ఊడ్చడం వంటి సమస్యలపై ఫిర్యాదు చేయాల్సి వస్తే.. ఫొటో తీసి సమస్య ఉన్న ప్రాంతం నుంచే ఫిర్యాదు చేయవచ్చు..పౌరులు పంపిన ఫొటోలను కంట్రోల్ రూమ్ నుంచి పరిశీలిస్తారు. యాప్‌లో ఫిర్యాదు నమోదైన ప్రాంతానికి సంబంధిత అధికారులను పంపిస్తారు..ఫిర్యాదు చేసిన వ్యక్తి మొబైల్‌కు కంప్లైంట్ నంబర్, సంబంధిత అధికారి ఫోన్ నెంబర్లతో మెసేజ్ వస్తుంది. యాప్‌లో ఫిర్యాదు పరిష్కారమైందా, లేదా అని సూరిచూసుకోవచ్చుసమస్య పరిష్కారం కాకపోయినా.. అయినట్టు చూపే అధికారులపై కంట్రోల్ రూమ్ నంబర్ 040-21111111 కు ఫిర్యాదు చేయొచ్చు.సమస్యల పరిష్కారమే కాకుండా.. పలు సేవల కోసం దీన్ని వినియోగించవచ్చు. ట్రేడ్ లైసెన్సుకు దరఖాస్తు, ఆస్తిపన్ను మదింపు, పెంపుడు శునకానికి లైసెన్సు తీసుకోవడం, నిర్మాణ వ్యర్థాల తరలింపునకు వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.ప్రజల నివాస ప్రాంతాల్లో దోమల సమస్య, వీధి దీపాల ఏర్పాటు,




రోడ్లపై గుంతలు, వీధి కుక్కలు, ఆహార కల్తీ, తదితర సమస్యలపైనా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.ట్రేడ్ లైసెన్సు, ఆస్తిపన్ను, ఇతరత్రా పన్నులను డెబిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చు. జీహెచ్‌ఎంసీ కార్యాలయాలు, వార్డు ఆఫీసులు, ప్రజా మరుగుదొడ్లు, వాతావరణ సమాచారం.. ఇలా చాలా అవసరమైన సేవలు పొందవచ్చు..గ్రేటర్ ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్‌ను మరింత సులభతరంగా మార్చామని.. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ వివరించారు. ఈ యాప్‌ను ఉపయోగించుకుని వ్యక్తిగత, సమాజ సమస్యల పరిష్కారం పొందవచ్చని చెప్పారు..ఈ యాప్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది. దీన్ని ప్లే స్టోర్, యాప్ స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.డిజిటల్‌గా సంతకం చేసిన జనన, మరణ ధృవపత్రాలను దీని ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటి నుంచి నిర్మాణ వ్యర్థాలను తొలగించడానికి ఈ యాప్ ద్వారా వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

# ఐటీ కారిడార్లలో అండర్ పాస్‌లు

**హైదరాబాద్ :** ప్రపంచ వ్యాప్త కంపెనీలకు కేంద్రంగా మారిన ఐటీ కారిడార్‌కు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఉద్యోగులు అనేక రవాణా మార్గాల ద్వారా ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నారు. మెట్రో రైలు.. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నప్పటికీ, అవి ఉద్యోగుల అవసరాలకు తగినంతగా లేవు. దీని కారణంగా.. చాలా మంది ఉద్యోగులు కంపెనీల క్యాబ్‌లు, బస్సులు.. వారి సొంత వాహనాలైన కార్లు, ద్విచక్ర వాహనాలను ఉపయోగిస్తున్నారు. ఇది సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోంది. ఈ సమస్యను గుర్తించిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. ప్రస్తుత అవసరాలను పరిగణనలోకి తీసుకోవ డమే కాకుండా.. భవిష్యత్తులో తలెత్తే ట్రాఫిక్ సమస్యలను కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, తెలంగాణఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి.. ఇతర ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి అధికారులతో కలిసి రోడ్ల విస్తరణతో పాటు ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను నిర్మించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. సైబరాబాద్ పరిధిలోని వివిధ ఐటీ సెజ్‌లలో తెలంగాణఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) మౌలిక సదుపాయాలను అందిస్తోంది. మిగిలిన ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ



శేరిలింగంపల్లి జోన్, నార్సింగ్, మణికొండ మునిసిపాలిటీ, తెల్లాపూర్ మునిసిపాలిటీలు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రతిరోజు రోడ్లపై ట్రాఫిక్ పరిస్థితులను అధ్యయనం చేసిన పోలీసులు, ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయంగా కొత్త లింక్ రోడ్లను అభివృద్ధి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదించారు.ఈ ప్రయత్నాల్లో భాగంగా.. గచ్చిబౌలి రాంకీ టవర్స్ నుండి కొండాపూర్ డిఎల్‌ఎఫ్ సెజ్ మీదుగా ట్రిపుల్ ఐటీ జంక్షన్ వరకు ఉన్న రహదారిని విస్తరిస్తే.. భవిష్యత్తులో గచ్చిబౌలి ప్రధాన కూడలిలో ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుందని పోలీసులు సూచించారు. మాదాపూర్ రత్నదీప్ నుండి రహేజా మైండ్ స్పేస్ ఐటీ సెజ్ మీదుగా టీ హబ్ జంక్షన్ రోడ్డుకు కలిపేలా కొత్త రహదారిని అభివృద్ధి చేయాలని కూడా ప్రతిపాదించారు.రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ సమీపంలోని టీ హబ్ వైపు నుండి ఓఆర్ఆర్ గచ్చిబౌలికి వెళ్లే మార్గంలో మరొక అండర్ పాస్ నిర్మిస్తే, జూబ్లీహిల్స్ నుండి దుర్గం కేబుల్ బ్రిడ్జి మీదుగా వచ్చే ట్రాఫిక్ సాఫీగా ఓఆర్ఆర్ మీదుగా గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, నానక్ రాంగూడ వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు అధికారులకు వివరించారు. సత్వా నాలెడ్జ్ క్యాపిటల్ నుండి హయత్.. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని హయత్ నుండి వేవ్ రాక్ వరకు రహదారి విస్తరణ చేపట్టాలని ట్రాఫిక్ జాయింట్ సీపీ సూచనలు చేశారు.వీటితో పాటు.. పాదచారుల భద్రత కోసం గచ్చిబౌలి, ఐకియా వంటి ప్రాంతాల్లో అండర్ పాస్‌లతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని, పాదచారులకు సురక్షితమైన రోడ్డు దాటడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించారు. ఫుట్‌పాత్‌లను పాదచారులకు అనుకూలంగా రూపొందించాలని కూడా ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

## రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు

-**మొదటిపేజీ తరువాయి**

వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి సభ నిలిచిపోతుందన్న కేటీఆర్.. విజయానికి కారణమైన ప్రతి కార్యకర్త, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలకు ఎప్పుడూ కేంద్ర బిందువు భారాస పార్టీయే అన్న ఆయన.. వరంగల్ సభ తర్వాత ప్రజలు, కార్యకర్తల్లో ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగిందని.. రాష్ట్ర ప్రజలకు ఏనాటికైనా భారాసనే శ్రీరామరక్ష అన్న సంగతి మరోమారు నిరూపితం అయిందని అన్నారు.

## వయ్యారి భామ.. నీ హంస నడక!

-**మొదటిపేజీ తరువాయి**

చేరుకున్న దాదాపు 109 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కాగా మంగళవారం ప్రభుత్వం హెరిటేజ్ వాక్‌లో భాగంగా వారు చార్మినార్‌ను సందర్శించారు. విశిష్టమైన నగర వారసత్వ వైభవానికి ఈ అందాల ముద్దుగుమ్మలు ఫిదా అయిపోయారు. చార్మినార్‌ను తిలకించడమే కాకుండా దాని ముందు ఏర్పాటు చేసిన వేదికపై గ్రూప్ ఫోటో దిగారు. చార్మినార్ చరిత్ర, గొప్పదనం గురించి టూరిజం శాఖ గైడ్‌లను అడిగి తెలుసుకున్నారు. కొందరు తమ ఫోన్‌లలో చార్మినార్ అందాలను బంధించారు.

**గాజులు, ముత్యాల హారాల షాపింగ్**

నగర జీవనశైలి, ఇక్కడి విభిన్న సంస్కృతుల సమ్మేళనాన్ని ప్రపంచ సుందరీమణులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో చార్మినార్ సమీపంలోని లాడ్ బజారులో ఎంపిక చేసిన తొమ్మిది దుకాణాల్లో హెరిటేజ్ వాక్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బ్యాంగిల్స్, ముజీబ్ బ్యాంగిల్స్, కనహయ్యలాల్, మోతీలాల్ కర్వా, గోకుల్ దాస్ జరీవాల, కేఆర్ కాసత్, జాజు పెరల్స్, ఏ హెచ్ జరీవాల, అఫ్జల్ మియా కర్చీబే వాలే దుకాణాల్లో ఈ మిస్ వరల్డ్ తారలు అందమైన గాజులు, ముత్యాల హారాలు తదితర అలంకరణ వస్తువులు తీసుకున్నారు.

**నగర విశిష్టతను చాటాలన్న వ్యాపారులు**

లాడ్ బజార్ వ్యాపారులు కొందరు సుందరీమణుల వద్ద డబ్బులు తీసుకోవడానికి నిరాకరించారు. మీమీ దేశాల్లో హైదరాబాద్ విశిష్టతను, చార్మినార్ లాడ్ బజార్ ప్రత్యేకతను చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లాడ్ బజార్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రిక్షాలు, రంగురంగుల అలంకరణలు ఆకట్టుకున్నాయి. సుందరీమణుల హెరిటేజ్ వాక్ సందర్భంగా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

## 'దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు'

-**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం. మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. నిరుద్యోగ యువత తలెత్తుకొనేలా రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చాం. భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు. జూన్ రెండవ తేదీ కల్లా యువజన వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తాం. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయి. సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎలాంటి సంబంధం లేదు' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## రేవంత్ టార్గెట్‌గా హైడ్రాపై ఈటెల బాణాలు



**హైదరాబాద్ :** బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌పై ఫైర్ అయ్యారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా.. ఇళ్లు కూల్చడమే లక్ష్యంగా పని చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటారు.. అని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలు నిర్లక్ష్యం చేసి.. హైడ్రా పేరుతో పక్కా ఇళ్లను కూలగొట్టే పనిలో ఉన్నారని.. బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. 1965లో అల్వాల్‌లో ఏర్పడిన కాలనీనిలో ఇళ్లను కూలగొట్టే ప్రయత్నం చేస్తూ.. గుడులకు కూడా నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు అక్కడ జనావాసాలకు ఆస్కారం లేదని.. అప్పుడు ఇల్లు కట్టుకున్నారని వివరించారు. ఒక తరం త్యాగం చేస్తే.. రెండో తరం ఇల్లు కట్టుకుంది.. మూడో తరం చదువుకుంటోందని ఈటెల వ్యాఖ్యానించారు.'ప్రజల జీవనంలో మంచి మార్పు వస్తదని ముఖ్యమంత్రిని చేస్తే.. మేం ఎవరు చెప్పినా వినను.. నాకు నేను నిర్ణయం తీసుకుంటానంటున్నడు. హైడ్రా పేరుతో పక్కా ఇల్లు కూలగొట్టుడే.. అడ్డమొచ్చినవాళ్లను బుల్డోజర్లతో తొక్కవలసిందే అన్నట్లుగా స్టేట్‌మెంట్ ఇస్తున్నడు. ఇంటెలిజన్స్ వ్యవస్థను అడిగినా ఇక్కడి ప్రజల పరిస్థితి చెప్తారు. అయినా ఎందుకు వినడం లేదు. ఎవరు చెప్పినా విననివారిని నాయకుడు అనరు.. సైకో అంటరు. ఆయనకు ఆయనే చెప్పుకుంటున్నరు.. క్రాక్ అని. ఇలానే నల్లచెరువులో హైడ్రాతో ఇల్లు కూలగొట్టినప్పుడు.. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుని చనిపోయింది' అని ఈటెల రాజేందర్ వ్యాఖ్యానించారు.'ప్రజలు కంటిమీద కునుకు లేకుండా బాధపడ్తుంటే.. ఆత్మహత్య చేసుకుంటుంటే.. నవ్వేవాళ్లను సైకో అంటరు. కోర్టుల్లో అడ్వకేట్లు వాదిస్తరు. అంతిమ న్యాయ నిర్ణేత జడ్జి. ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ కర్తవ్యం ఆ పార్టీకి ఉంటది. ఆయా పార్టీల ఎజెండా ఆయా పార్టీలకు ఉంటది. కానీ అంతిమంగా న్యాయ నిర్ణేతలు ప్రజలే ఉంటరు. నేను ఆనాడు ఏ పైఅధికారితో మాట్లాడినా కూడా.. కూలగొట్టడం లేదని, ఆక్రమించుకోవడం లేదని చెప్పారు. చివరకు కిరాయికి ఉండే వాళ్లతో దొంగ స్టేట్ మెంట్లు ఇప్పించారు' అని ఈటెల మండిపడ్డారు.'గత 5-10 ఏళ్ల కిందట నిర్మించిన ఇండ్లను, కట్టడాలను కూలగొట్టమని హైడ్రా ప్రకటించింది. మళ్లీ బాచుపల్లి, ప్రగతి నగర్‌లో 5-7 అంతస్థుల భవనాలను కూలగొడతామని నోటీసులిచ్చారు. అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆర్తనాదాలు పెట్టారు. మచ్చబొల్లారంలో 133 డివిజన్‌లో ఒక హిందూ శ్మశానవాటికతో పాటు.. ముస్లిం శ్మశానవాటికలు ఉన్నాయి. ఇవి గవర్నమెంట్ భూమిలో వెలిసినవి కాదు. ఈ శ్మశాన వాటిక కోసం సామల వెంకట్ రెడ్డి అనే భూదాత 20 ఎకరాల భూమి కొని.. 5 ఎకరాల భూమి ముస్లిం శ్మశానవాటికకు, 15 ఎకరాల భూమిని హిందూ శ్మశానవాటికకకు ఇచ్చారు. మచ్చబొల్లారం చుట్టూ 55 కాలనీలు ఉంటాయి. అక్కడ భూముల్లో కూడా కూల్చివేతలు చేశారు' అని రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.'రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుప్పకూలడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్ రెడ్డి. నేను ఆరు బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన మాజీ ఆర్థిక మంత్రిని. సంవత్సరానికి రూ.5 వేలు కూడా అదనంగా ఖర్చుపెట్టే ఆస్కారం లేదని రేవంత్ రెడ్డికి చెప్పిన. 6 గ్యారంటీలు, 66 హామీలు, 420 పనులకు అనేక రకాలుగా అబద్ధాలు చెప్పిన వ్యక్తి రేవంత్ రెడ్డి. 15 నెలల పాలనలోనే ప్రజలకు ఈ విషయం అర్థమైంది' అని ఈటెల వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## సామాజిక సమానత్వానికి మార్గదర్శి

తెలంగాణ చరిత్రలో నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గాన్ని చూపినవిగా నిలిచాయి. ఆ ఉద్యమాలకు ప్రాణం పోసిన వారు అనేకమందే ఉన్నా, వారిలో నూతి విశ్వామిత్ర వంటి నాయకులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన ఆర్యసమాజ తత్త్వాల ప్రభావంతో ఆక్రమిత రాజ్యాన్ని ఎదిరించిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయన జీవితం– శీలవంతమైన తపన, సాంఘిక స్పృహ, ధర్మ నిష్ఠకు ప్రతీక. ఆయన ఆర్యసమాజం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, నిజాం పాలనను వ్యతిరేకించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన ఆయన, ఆ ప్రాంతంలో ఉద్యమాన్ని నడిపించారు. నూతి విశ్వామిత్ర (1926–2005) నిజాం పాలన వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆర్యసమాజ నాయకుడు. ఆయన 1926 మే 14న జన్మించారు.నూతి విశ్వామిత్ర జన్మించిన నల్గొండ జిల్లా అప్పట్లో నిజాం పాలనలో ఉన్నది. ప్రజలపై ఆ పాలకుల దమన విధానాలు తీవ్రంగా ఉండేవి. సామాన్యులకు న్యాయం దొరకని పరిస్థితుల్లో మతపరమైన వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆర్యసమాజ ప్రభావంతో ప్రజలకు అక్షర జ్ఞానం, స్వాతంత్ర్యం, సమానత్వం అనే విలువల పట్ల అవగాహన కలిగించారు. ఆర్యసమాజం ద్వారా వచ్చిన వేదాధారిత సమాజ దృష్టితో ఆయన గ్రామగ్రామాన ప్రచారం సాగించారు. శుద్ధి ఉద్యమం ద్వారా మార్పిడులను తిరిగి హిందూ మతంలో చేర్చే ప్రయత్నాలు, సమాజ పునర్నిర్మాణానికి ఊపిరిలా పనిచేశాయి. ఆర్యసమాజం ద్వారా మతపరమైన చైతన్యం కలిగించిన ఆయన, రాజకీయంగా కూడా ప్రజల్లో ఉద్యమ తీవ్రతను కలిగించారు. నిజాం రాజ్యంలో హిందూ ప్రజలపై ఉన్న ఒత్తిడిని గమనించిన విశ్వామిత్ర, మొదట ప్రజల్లో ధైర్యం నూరిపోశారు. తర్వాత వారి ఆత్మ బలాన్ని రాజనీతిక మార్గంలో మార్చేందుకు కృషిచేశారు. ఆయన ప్రసంగాలు, భిన్న వర్గాల మధ్య సమభావనకు నాంది పలికాయి. ఆయన అభిప్రాయంలో మతం ఎప్పుడూ మానవ హితం కోసం ఉండాలి కాని అధికారిక హింసకు అడ్డం కాలేదు. 1940లలో ఆయన స్థానిక యువకులతో కలిసి ఆరెంజ్ ఆర్మీ అనే రహస్య విప్లవ సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో యువకులు, రైతులు, దళితులు పాల్గొని, నిజాం ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎదుర్కొనే ప్రయత్నం జరిగింది. ఈ ఆర్మీ సంస్థ ప్రభుత్వ భూముల ఆక్రమణ, జమీందార్ల దోపిడీని వ్యతిరేకించే కార్యక్రమాలు చేపట్టింది. దేశవ్యాప్తంగా గాంధీ ప్రారంభించిన అసహకార ఉద్యమం ప్రభావం ఆయన పైనా పడింది. కానీ, నిజాం రాజ్యంలో బ్రిటీష్ శాసనాల కన్నా బలమైన ఉగ్ర నిర్బంధాలు ఉండటంతో, ఉద్యమం గుప్తంగా, సాయుధంగా మారాల్సిన అవసరం ఏర్పడింది. 1946 నుండి ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సమయంలో ఆయనకు నాయకత్వం లభించింది. నిజాం రాజ్యంలో భూములు దళారుల చేతిలో ఉండి, రైతు దాస్య జీవితం గడిపేవాడు. మున్సిపాలిటీలలో, పోలీస్ వ్యవస్థలో, విద్యా సంస్థలలో మతపరమైన వివక్షా చెలామణిలో ఉండేది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు భావజాలం, ఆర్యసమాజ సిద్ధాంతాలు కలిసిపోయి ప్రజలలో తిరుగుబాటుకు రూపమిచ్చాయి. నూతి విశ్వామిత్ర ఆ ఉద్యమాలకు నైతిక మార్గదర్శకుడిగా నిలిచాడు. ఆయుధాన్ని చేతబట్టి పోరాడే వారికి ఆయన మాటలే స్ఫూర్తిగా నిలిచాయి. అన్ని దిక్కుల నుంచీ వచ్చిన ఒత్తిడులను ఎదుర్కొంటూ, ఆయన భయపడకుండా ప్రజల పక్షాన నిలిచారు. ఆయన పరోక్షంగా ప్రజలకు 'ఆత్మరక్షణ హక్కు' అనే భావనను బలంగా బోధించారు. ఆయన తన మతసామరస్య ప్రసంగాల్లో ఎక్కడా ద్వేష భావన రేకెత్తించ లేదు. హింసను ప్రేరేపించలేదు. కానీ అబలుల పరిరక్షణ కోసం ధైర్యంగా నిలవాలన్న సందేశాన్ని ఇచ్చారు. నిజాం పాలన అంతరించాక కూడా ఆయన జీవితం ప్రజల మధ్యనే సాగింది. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలపై తన సూచనలు, విమర్శలు ఓ స్వచ్ఛతను కలిగి ఉండేవి. ఆయన విద్యాభివృద్ధిపై, బాలికా విద్యపై ఎక్కువ దృష్టి పెట్టారు. గ్రామాల్లో యువతను సంఘటనలుగా మారుస్తూ, వారిని ప్రజాసేవకు సిద్ధం చేసారు. ఆయనకు పదవుల పట్ల ఆశక్తి లేకపోయినా, ప్రజల మన్నన సంపాదించడంలో ముందుండేవారు. ఆర్యసమాజం నిర్వహించిన పాఠశాలలు, వేద పాఠశాలలు ఆయన ఆశయాల ప్రతిరూపాలుగా నిలిచాయి. ఆయన 2005 డిసెంబర్ 3న హైదరాబాద్లో తల గాయంతో మరణించారు. నూతి విశ్వామిత్రకు తగిన స్థాయిలో చరిత్ర రికార్డుల్లో స్థానం దక్కలేదు. కానీ ఆయన జీవితం మౌనంగా ప్రసారమైన ఉద్యమ గాథ. ఆయన రాసిన కొన్ని ఆత్మపరిశీలనాత్మక రచనలు, భాషణలు ఇంకా వ్యక్తిగత డైరీలు ఇప్పుడు కూడా విద్యార్థి పరిశోధకులకు ఒక కొత్త వేదంగా నిలుస్తున్నాయి. నూతి విశ్వామిత్ర జీవితం ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన సేవలు తెలంగాణ చరిత్రలో చిగస్తాయిగా నిలిచిపోతాయి. ఈరోజు తెలంగాణ రాజ్యంగా ఏర్పడినప్పటికీ, అలాంటి గొప్ప యోధుల సేవలు మరువకూడదు. వారి త్యాగాల వల్లే ఈ భూమి గర్వించగలగిన స్థాయికి వచ్చింది. నూతి విశ్వామిత్ర ఆత్మగౌరవం, మానవహక్కుల పట్ల నిబద్ధత, ఆర్యసమాజ స్ఫూర్తితో చేసిన ఉద్యమం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నూతి విశ్వామిత్ర జీవిత కథ అనేది ఒక ప్రజా యోధుని గాథ మాత్రమే కాదు. అది ఒక ఉద్యమం ప్రతిబింబం, ప్రజల సంకల్పానికి నిలువెత్తు రూపం. నిజాం రాజ్యంలో అణచివేత ఎదుర్కొన్న తెలంగాణ మట్టిలోంచి మొలిచిన ఈ ధీరుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక ఊహించని శక్తి. ఇలాంటి వ్యక్తుల జీవితాలను మనం గుర్తించాల్సిన అవసరం ఇప్పుడు మరింత ఉంది.

## మంచీ–చెడూ నేర్పితేనే

# మంచి పౌరులయ్యేది!

భావిభారత భవితవ్యాన్ని ఘనంగా ఆవిష్కరించంలో నేటి బాలలకు, విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు తగిన మార్గ నిర్దేశం చేయాలి. ఎక్కడో జరిగిన అవాంఛనీయ సంఘటనలకు భయపడి, తమ పిల్లలు కూడా అదే బాటపడతారనే భయంతో, పిల్లల విషయంలో చూసీ చూడనట్లు వ్యవహరించడం వలన భవిష్యత్తులో జరిగే అనర్థాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయి. అతి గారాబంతో పిల్లలను పెంచడం మంచిది కాదు. విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలి. ఈ మధ్యకాలంలో చాలామంది విద్యార్థులను చూస్తున్నాం. ఫోన్ కొనివ్వలేదని, ల్యాప టాప్ చూడనివ్వలేదని, బాగా చదువుకోమంటున్నారని, మార్కులు సరిగా రాలేదని, తల్లిదండ్రులు మందలించారని, ప్రిన్సిపల్ తిట్టాడని, ఉపాధ్యాయుడు కొట్టాడని ఇలా వేర్వేరు కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి గురించి వింటూనే ఉన్నాం. అడిగినవన్నీ కొనిచ్చి, అతి గారాబం చేయడం వలన, పొగడ్తలకు అలవాటుపడి, ఎప్పుడో ఒకసారి తల్లిదండ్రులు తిట్టినందుకు తీవ్రంగా మనస్తాపం చెంది, ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న నేటితరం బాలల, విద్యార్థుల మానసిక స్థితిని గురించి తల్లిదండ్రులు కూలంకషంగా అధ్యయనం చేయాలి. మంచి పని చేస్తే చిన్న ప్రశంస, చెడ్డ పని చేస్తే మందలించడం అవసరం. దాదాపు 5 సంవత్సరాల వయసు వచ్చే వరకు పిల్లలపై భారం మోపకూడదు. ఆటపాటలతో, మన వ్యవహారశైలితో వారికి ప్రేమాప్యాయతలను చవిచూపించాలి. చిన్నచిన్న కథలద్వారా, పాటలద్వారా వారికి లోకం గురించిన ప్రాథమిక అవగాహన కలిగించాలి. టివిలకు, మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి. పుస్తకాలలోని బొమ్మల ద్వారా జ్ఞానం వైపు దృష్టిని మళ్ళించాలి. స్పష్టమైన ఉచ్చారణ అలవాటు చేయాలి. నాట్యం, సంగీతం వైపు ఆసక్తి కలిగేలా చేయాలి.

కేవలం రెండు మూడు సంవత్సరాల వయసులోనే స్కేటింగ్, స్విమ్మింగ్ వంటి వాటి జోలికిపోవద్దు. 5 సంవత్సరాలు దాటిన తర్వాత పిల్లలకు వారి తప్పొప్పులను తెలియ చేసి, సన్మార్గంలో పెట్టడం అవసరం. అలాకాకుండా ఏం చేసినా పొగడుతూ, పెంచడం వలన పిల్లలు మనకు తెలియకుండానే ఒక కంఫర్ట్ అండ్ సెన్సిటివ్ జోన్లోకి వెళ్ళి పోతున్నారు. ఎండలోకి వెళ్ళనీయకుండా, వానకు తడవనీయకుండా, దుమ్ము ధూళి సోకనీయకుండా, ముట్టుకుంటే హ్యాండ్ వ్యాష్ చేసుకునే విధంగా పెంచడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తితగ్గిపోతుంది. చేతులు కడుక్కోవాలి. కాని ఖరీదైన హ్యాండ్ వాష్తో కాదు. బలమైన ఆహారం పెట్టండి. చికెన్లు, మటన్లు, బిర్యానీలు తింటే బలమొస్తుందనే భ్రమను వీడండి. రోజూ ఒకే రకమైన తిండి పెట్టకండి. మెనూ మార్చండి. పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందేటట్లు చూడండి. చిన్నప్పటి నుండే రుచిపచీ లేని ఆహారం పెట్టి పిల్లలను చప్పిడి కూటితో రుచికి దూరం చేయకండి. కెమికల్ ఫుడ్కు పిల్లలను దూరం ఉంచాలి. తల్లిదండ్రులకు, బంధువులకు, పెద్దలకు పిల్లలను దగ్గర చేయాలి. అప్పుడప్పుడూ గ్రామీణ వాతావరణాన్ని పిల్లలకు పరిచయం చేయడం. ప్రకృతి అందాలను పిల్లలను ఆస్వాదించనీయండి. పిల్లలకు చిన్నప్పటినుండే మంచి మంచి ప్రదేశాలను చూపించండి. మంచి వాతావరణంలో పెరిగేటట్లు చేయండి. తల్లిదండ్రులు పద్ధతిగా ఉంటే పిల్లలు కూడా పద్ధతిగా పెరుగుతారు. కుటుంబ వాతావరణం సరిగా లేకపోతే పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. ఆటపాటలతో, చదువు సంధ్యలతో, అందరితో కలివిడిగా ఉండేటట్టు పిల్లలను పెంచండి. మంచి చదువు, సంస్కారం, ఇతరులకు పెట్టే గుణం, మంచిని పంచే గుణం పిల్లలకు నేర్పండి. కుళ్ళు, కుతంత్రాలు, స్వార్థపూరిత మైన మనస్తత్వాలను విడనాడి, పిల్లలను సద్గుణాలతో పెంచండి. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలుస్తుంది. పిల్లల పెంపకం అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలోసాగాలి. పెద్దలను గౌరవించకపోవడం, తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం, మేలుచేసిన వారికి కీడును తలపెట్టడం, కృతజ్ఞత మరచి ప్రవర్తించడం, స్వార్థం పతాక స్థాయికి చేరడం నేటి సమాజంలో చూస్తున్నాం. పెట్టి తినే సంస్కృతి పోయి, దోచుకుని తినే సంస్కృతి ప్రబలింది. ఇలాంటి లక్షణాలు గల వాతావరణంలో పిల్లలు పెరిగితే వారు భవిష్యత్తులో ఎలా తయారవుతారో వేరే చెప్పనక్కరలేదు. ఆకాశంలో విహరిస్తూ, నేలను తూలనాడడంలో ఔచిత్యం లేదు. నింగినంటే భవనాలకు కూడా నేలే ఆధారమన్న సత్యం విడవరాదు. మట్టిలో కలిసే శరీరాలకు మేలిమి రంగులు పూసి, మట్టి వాసనను అసహ్యించుకోవడం అత్యంత అసహ్యకరం. నేలవిడిచి సాము చేయడం మూర?త్వం. వృక్షం శాఖోపశాఖలుగా విస్తరించి, మహా వృక్షమైనా దాని వేళ్ళు మట్టిలోనే ఉంటాయన్న నిజం మరిస్తే ప్రమాదం. ఎవరు, ఎంత ఎత్తుకు ఎదిగినా, వారి చూపు భూమిపై కేంద్రీకరించక తప్పదు. ఆకాశం వైపు చూస్తూ నడిస్తే, నేలపై బోర్లాపడక తప్పదు. అప్పుడు కూడా నేలే ఆధారం. దారం లేని గాలి పటం నేలపై పడకతప్పదు. దీనిని బట్టి మనకు విషయం అర్థం కావాలి. వెలుగు నిచ్చిన దీపాన్ని ఆర్పేసి, ఎక్కించిన నిచ్చెనను కూలదోసి, అవహేళన చేయడం మూర?త్వం. గాలికి వంగిన చిన్న మొక్కను అలాగే వదిలేస్తే ఆ మొక్క పెరిగి వంకర టింకర చెట్టుగా తయారవుతుంది. వంగిన మొక్కను నిటారుగా నిలబెట్టడానికి చిన్నకర్రతో మొక్కను కట్టినట్టు, సద్గుణాలతో, మంచి మాటలతో పిల్లలకు చిన్నతనం నుండి విలువలను నేర్పితే పెద్దయ్యాక రుజుమార్గంలో పయనించే అవకాశమేర్పడుతుంది.

పిల్లలకు నీతికథలను వినిపించండి. మన పెంపకాలు ఎంత పటిష్టంగా ఉన్నా పెరిగి పెద్దయ్యాక మారిపోయేవారు కూడా ఉంటారు. మన ప్రభావం కంటే దుష్టుల ప్రభావం వారిపై అధికంగా ఉండడం, లొంగిపోయే బలహీనమైన మనస్తత్వం కలిగి ఉండడం దీనికి కారణం. వ్యక్తిత్వం బలంగా ఉండాలి. బంధాలను భారంగా భావించకూడదు. మారిపోయే మనస్తత్వాల వలన వ్యక్తిత్వం దెబ్బతింటుంది. చిన్నప్పటి నుండి మంచిగా పెరిగినా, పెరిగి పెద్దయ్యాక దుర్జనుల సాంగత్యంలో దుర్భోధలకు బానిసలై సద్గుణాలు కోల్పోవడం ఆరోగ్యానిచ్చే ఔషధాన్ని వదిలేసి, మత్తును కలిగించే మాదకద్రవ్యాల వెంటపడడం లాంటిది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా బాల్యంలోనే సద్గుణాలకు, వివేకానికి బలమైన పునాదులు పడాలి. నేల మీద నిలబడడమే కాదు, మాట మీద నిలబడడం కూడా నేర్పాలి.

# స్కైలాబ్ భయోత్పాతం

స్కైలాబ్...ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియకపోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈనాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షంలో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్–1ని 1957–అక్టోబర్లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజుకున్నాయి. ఆ తర్వాత అంతరిక్షంలోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌరకుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించుకున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాలపాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహ జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 –10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింపచేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనాపడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది. తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించినట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొనబోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణంలోకి ప్రవేశించి స్కైలాబ్ విచ్ఛిన్నమైపోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపైపడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమైపోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది. దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి.

## జ్ఞాననదిలో ముక్తిస్నానం

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం జలసంధి కాదు. ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం. వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైనది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తథీ సిందుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించినప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి. తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించ బడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమిపై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది. బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి. గంగ, యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి. ఈసారి పుష్కరాల ప్రధాన ఘట్టాలు ఉత్తర భారతంలో జరుగు తున్నాయి. మానా గ్రామం నుంచి బద్రినాథ్ దాకా, హరిద్వార్ నుంచి కురుక్షేత్ర, పుష్కర, ప్రయాగ్ వరకు, దక్షిణాన కాళేశ్వరంలో పుష్కరాల వేడి కనిపిస్తోంది. భక్తులు సరస్వతీ తీరాలకు చేరి స్నానాలు, తర్పణాలు, పూజలు ఆచరిస్తారు. దక్షిణ భారతదేశం లోనూ కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘట్టాలు సందడి చేయ నున్నాయి. ఇక్కడ గోదావరికి సరస్వతీ ప్రతిరూపంగా పూజలు నిర్వహించడం విశేషం. విద్యకు ప్రతీకగా సరస్వతీని సేవించే గుడుల వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ, తమిళనాడులోనూ తీరాల పట్ల భక్తి, అభిమానం కనబడుతోంది. పుష్కరాలు కేవలం జలస్నానం అనుభూతి మాత్రమే కాదు. ఇది ఒక ఆధ్యాత్మిక దిశానిర్దేశం. భక్తులు పుణ్యకాలంలో నదీతీరాలకు చేరి వేద పారాయణాలు, సామూహిక పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు. పుష్కర స్నానం ద్వారా శరీర శుద్ధితో పాటు ఆత్మ శుద్ధి కోరుతారు. పితృదేవతలకు తర్పణం చేస్తూ పరమశాంతిని పొందాలనే ఆశయం ఉన్నది. పురాణాల్లో దశరథుడు పుష్కర స్నానంతో పాప విమోచన పొందినట్లు రామాయణం పేర్కొంటుంది. ఇదే భావన జనాల్లో విశ్వాసంగా స్థిరపడింది. ఈ పుష్కరాల సమయంలో విద్యా సంస్థలు, వేద పాఠశాలలు, గురుకులాలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు గురువులతో కలిసి సరస్వతీ హోమాలు చేస్తూ జ్ఞానార్జనంలో నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. ఈ కాలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, ఆహార దానాలు, అనాథాశ్రమాల సేవలు భక్తుల చేతులారా జరుగు తున్నాయి. ఇది భక్తిని అనుభూతిగా, సేవగా, సమానత్వంగా మలిచే సంధి. ఈ సందర్భం మనకు వేద పరిణతిని గుర్తుచేస్తుంది.

# రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ నాయకుల ర్యాలీ

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే13(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో మూడు రోజులుగా కొనసాగుతున్న"జై భీమ్,జై బాపు,జై సంవిధాన్ "కార్యక్రమాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు,ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడమ బోజ్జు పటేల్ ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాహుల్ బాల్ మాట్లాడుతూ... అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని బిజెపి,ఆర్ఎస్ఎస్ నాయకులు అణగదొక్కుతూ గిరిజనుల హక్కులను హరింప చేయడానికి ప్రయత్నిస్తున్నారని,ఇతరులు ఎవరు రాజ్యాంగపరంగా అభివృద్ధి చెందకుండా వారి తప్పులను ప్రశ్నించిన వారిపై దేశద్రోహి తదితర కేసులతో భయపెడుతూ ప్రశ్నించే గొంతుకను నిలుపుదల చేయడానికి ప్రయత్నిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులపై ప్రతి దాడి చేయడానికి మన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని సూచించారు.ఇందులో భాగంగా గిరిజనులకు ఇస్తున్నటువంటి శిక్షణ పూర్తి చేసి రాజ్యాంగ హక్కులను అందరికీ తెలిసేలా చేయాలని వారు తెలిపారు.బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ...తమ రాజ్యాంగ పరిరక్షణకై ఎంత దూరమైన వెళ్తామని మోడీ ప్రభుత్వం కొత్త కొత్త చట్టాలు తీసుకువస్తూ రాజ్యాంగాన్ని హరింపచేసి భారత దేశంలో గిరిజనులకు ఇబ్బందులకు గురిచేయాలని చూ



స్తుందని,ఇలాంటి పనికిరాని పథకాలు సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసేటటువంటి మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఇబ్బంది గురిచేస్తుందన్నారు.దేశాన్ని దోచుకొని పోతున్నటువంటి అధాని,అంబానీ ఆస్తులను విచారణ చేపట్టాలని రాజ్యాంగాన్ని భరింపచేసి గిరిజనుల నష్టం చేకూర్చడం సరికాదని,మన రాజ్యాంగాన్ని మనము రక్షించుకోవడానికి జై బాబు,జై భీమ్ జై, సంవిధాన్ కార్యక్రమం చేపట్టామని అన్నారు. తదుపరి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి సీతక్క మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ శ్రమాధాన కార్యక్రమంలో పాల్గొని శ్రమాధానంలో భాగంగా రోడ్డుపై చెత్తను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు ముజాఫర్ అలీ,జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి ఇషాక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాకర్, బండారు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో వర్గ పోరు మొదలైనట్టేనా.?

**ఎవరికి వారే పలు కార్యక్రమాలు..**
**ఉమ్మడిగా ముందుకు రాని వైనం..**
**ఎటు పోవాలో తెలియక అయోమయంలో పడుతున్న కార్యకర్తలు..**






**రామాయంపేట,మే13 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ కు కంచుకోట ఉమ్మడి మెదక్ జిల్లా అలాగే మెదక్ నియోజకవర్గం కూడా ఈ పార్టీకి మంచిపట్టున్న నియోజకవర్గం..అయితే ఈ మధ్యకాలంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి మధ్య విభేదాలు తలెత్తాయని తెలుస్తోంది.ఏ కార్యక్రమం చేసిన వేరువేరుగా చేయడం పట్ల కార్యకర్తలు కూడా అయోమయంలో పడుతున్నారు. బహిరంగంగా విభేదాలు బయటపడకున్న లోలోపల మాత్రం విభేదాలు ఉన్నాయని వినిపిస్తున్నాయి. ఇప్పటినుండి వచ్చే ఎన్నికల్లో టికెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రోహిత్ రావు తనదైన శైలిలో ముందుకు వెళ్లడంతో పాటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని కూడా ఘాటుగా విమర్శిస్తున్నారు.ఈ క్రమంలో అనుకున్న విధంగా ఈ ఇద్దరిలో ఎవరు కూడా ఖండించకపోవడం పట్ల కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ రావ్ వ్యాఖ్యల పట్ల పార్టీ కార్యకర్త ఒకరు సోషల్ మీడియాలో ఘాటుగా విమర్శించారు. అయితే ఆ కార్యకర్తను పోలీసులు విచక్షణ రహితంగా కొట్టిన కనీసం పట్టించుకోలేదని ఆరోపణలు వస్తున్నాయి. బాధితుడు ఇటీవల కేటీఆర్ ను కలిసి తన బాధను చెప్పుకున్నాడు.కేటీఆర్ సైతం మెదక్ నియోజకవర్గంలో నాయకుల పనితీరు పట్ల సంతృప్తిగా లేదని పలువురి వాదన.ఏది ఏమైనా ఇంటి పోరే కారుకు తిను సవాలుగా మారే ప్రమాదం ఉంది..

# మే 20న దేశవ్యాప్త జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్ట్ గనిలో సమావేశం..**
**కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు..**



**బెల్లంపల్లి,మే13 (సూర్యరేఖ)** మే 20 న జరిగే దేశవ్యాప్త సమ్మె ప్రచారంలో భాగంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతిఖని గని వద్ద గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడలు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలన్నారు. పాలకుల విధానాలను మార్చుకోకుంటే పాలకులనే మార్చే శక్తి కార్మిక వర్గానికి ఉందని,గత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చే ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలన్నారు.గత పోరాటాల వారసత్వం స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.ఈ గేట్ మీటింగ్ లో హెచ్ఎం ఎస్,సెంట్రల్ సెక్రెటరీ పార్వతి రాజిరెడ్డి సుదర్శన్,ఐఎఫ్ టియు -జిఎల్ బికేఎస్,రాష్ట్ర అధ్యక్షులు. ఎండి చాంద్ పాషా,రీజియన్ నాయకులు,టి. శ్రీనివాస్ ఏండి.జాఫర్,టిఎన్టియుసి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మనిరామ్ సింగ్ సింగరేణి గని కార్మిక సంఘం,రాష్ట్ర కన్వీనర్,ఏ.మహేందర్,రీజియన్ నాయకులు ఏ.శంకర్,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు,నీరటి రాజన్న జి.శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో అన్ని అవకతవకలే..

**ప్రశ్నించిన వారిపై ఒత్తిడి..**
**నామమాత్రపు కూలీ చెల్లింపు..**
**కూలీలకు సౌకర్యాల ఏర్పాట్లలో అధికారులు విఫలం..ఎమ్మెల్యేతో కూలీల ఆవేదన**




**మంచిర్యాల జిల్లా,మే13(సూర్యరేఖ)** రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలు వారి సౌకర్యాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కూలీల నుండి వచ్చిన సమాధానంతో ఖంగుతిన్నారు. వారు పనులు చేసే చోట ఆసౌకర్యాలు ఇబ్బందులకు గురవుతున్నామని, కూలి పని దూరంగా వెళ్లే ప్రాంతాలకు ఐదు కిలోమీటర్లు అంతకంటే ఎక్కువ దూరం కూలీలు వెళ్లవలసి ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారులే ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలి,ఇక్కడ కూలీలు వారి సొంత డబ్బులతో ఆటోలు,బైక్ ల పై వెళ్తుంటే కొంతమంది నడుచుకుంటూ వెళ్తున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది.ఈ విషయమై ఎమ్మెల్యే ఎంపీడీవోతో చర్చించి ఉపాధి హామీ అధికారులు,కూలీలకు అన్ని వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇది ఇలా ఉండగా ఇప్పటివరకు ఇలాంటి సౌకర్యాలను ఏర్పాటు చేయక అవకతవకలకు పాల్పడుతున్న ఉపాధి హామీ అధికారులపై గతంలో ఉన్న ఎంపీడీవోలు చర్యలు తీసుకోకపోవడంపై కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## సిబిల్ స్కోర్ పేరిట మరోసారి మాట తప్పుతున్న రేవంత్ సర్కార్..

**రాజీవ్ యువ వికాస పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి..**
**ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,**
**జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,డిమాండ్**




**బెల్లంపల్లి,మే13 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,లు డిమాండ్ చేశారు.బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని,సిబిల్ స్కోర్ పేరిట యువకులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు.సిబిల్ స్కోర్ ఉంటే ప్రైవేట్ బ్యాంకులే ఇంటికి వచ్చి లోన్లు ఇస్తారని,కాంగ్రెస్ ప్రభుత్వం 60, 70,90శాతం,మాఫీ అని చెబుతూనే వారు ఇచ్చే డబ్బులకు సిబిల్ స్కోర్ చూడడం అనేది చాలా వింతగా విచిత్రంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని యువకులు ఎంతోమంది ఆశతో రాజీవ్ యువ వికాసం పేరుతో ఎంతోమంది నిరుద్యోగులు మీ సేవలలో ఆన్లైన్ చేసుకొని ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్లు ఇస్తామని చెప్పిన మాటను వెనక్కి తీసుకోవాలని,ఎవరైతే మీ సేవలలో ఆన్లైన్ చేసుకున్న అర్హులైన వారందరికి రాజీవ్ యువ వికాసం పథకాన్ని సిబిల్ స్కోర్ అనే తేడా లేకుండా అమలు చేయాలని ఏంసిపిఐయు పార్టీ డిమాండ్ చేశారు.లేనియెడల రాజీవ్ యూవ వికాసం కోసం అప్లై చేసుకున్న వారందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## గురుపీఠం విగ్ర ప్రతిష్ట ఆహ్వాన పత్రిక అందజేత..



**శివంపేట,మే13 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సాయిబాబా దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్,పౌర సంబంధాల ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాలరావుకి శ్రీ గురు పీఠం వ్యవస్థాపకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా వేణుగోపాలరావు మాట్లాడుతూ... సాయిబాబా విగ్రహ ప్రతిష్ట అనేది మానవతా విలువలను అందరిలో కలగజేయడం అని ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ ని ప్రత్యేకంగా ఆయన కొనియాడారు...

# బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివి




### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,మే13 (సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గానికి తన సోదరుడు దివంగత బండారి రాజిరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని సౌత్ కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.తన తుదిశ్వాశ వరకు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి రాజిరెడ్డి మరణం అందరికీ తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి, కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి,మహిపాల్ రెడ్డి,కుమార స్వామి రహీం మురళి పంతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉద్యాన పాలిటెక్నిక్ క్రీడల పోటీలు ప్రారంభం




**మహబూబ్ నగర్,మే13 (సూర్యరేఖ)** పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామంలోని ఉద్యాన కళాశాల వేదికగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని 4 ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలల రాష్ట్రస్థాయి క్రీడల పోటీలు ప్రారంభమయ్యాయి.మే 13 నుంచి 14 వరకు రెండు రోజులు పాటు జరిగే ఈ రాష్ట్ర అంతర్ కళాశాలలో ఆటల పోటీలలో కరీంనగర్ జిల్లా రామగిరి ఖిల్లా, ఆదిలాబాద్ లోని దస్నాపూర్ నల్గొండలోని గడ్డిపల్లి, కొల్లాపూర్ లోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల టీంలు పాల్గొంటున్నాయి.

**-మానవాళిని కబళిస్తున్న జీవనశైలి వ్యాధులను దీటుగా నాణ్యమైన ఆహారంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ ముఖ్యం..**

**-డాక్టర్ పిడిగం సైదయ్య**

ఈ అంతర్ కళాశాల ఆటలు,పోటీలను ప్రారంభించిన అనంతరం మోజర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ... ప్రస్తుతం మానవాళిని కబళిస్తున్న జీవనశైలి వ్యాధులను దీటుగా తట్టుకోవాలంటే నాణ్యమైన ఆహారంతో పాటు ఫిజికల్ ఫిట్నెస్ ముఖ్యమని చెప్పారు.విద్యార్థులు దైనందిన జీవితంలో ఆటలు పోటీలను ఒక తప్పనిసరి



భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఫిజికల్ ఫిట్నెస్ తోనే మానసిక పరిపక్వత పెరిగి పోటీ పరీక్షల్లో సైతం విద్యార్థులు బాగా రాణిస్తారని పేర్కొన్నారు.వ్యక్తిత్వ వికాసం టీంగా పనిచేయటం నాయకత్వ లక్షణాలు ఆలోచన మార్గాల పెంపొందింపు వంటి జీవన వికాస సూత్రాలన్నీ ఫిజికల్ ఫిట్నెస్ తోనే ముడిపడి ఉన్నాయని డాక్టర్ సైదయ్య అన్నారు. యూనివర్సిటీలో అన్ని ఉద్యాన,పాలిటెక్నిక్ కళాశాలలో చదువులతో పాటు క్రీడలకు సైతం సమాన ప్రాతినిధ్యం ఉందని గుర్తు చేశారు. ఉద్యాన చదువులు రైతులకు సేవ చేసే ఉద్యాన రంగంలో ప్రతి విద్యార్థి, నిపుణులు ఫిట్నెస్తో ఉంటేనే పూర్తిస్థాయిలో పనిచేసేందుకు అవకాశా



లు ఉంటాయని ఆయన అన్నారు. ఇందుకుగాను అన్ని కళాశాలలో ఆటలు పోటీలు ఫిట్నెస్ కోచ్ లను అలాగే కావాల్సిన సౌకర్యాలు వర్సిటీ సమకూరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి ఖిల్లా ఉద్యాన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.నవీన్ కుమార్,గడ్డిపల్లి గంట గోపాల్ రెడ్డి, ఉద్యాన పాలిటెక్నిక్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్. నరేష్ గౌడ్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షహనాజ్, పూర్ణిమ మిశ్రా కోఆర్డినేటర్ డాక్టర్ జి.విద్య అసిస్టెంట్ ప్రొఫెసర్లు కె.భాస్కర్ జే.శ్రీనివాస్, గౌతమి,నవ్య శ్వేత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేశ్వరి,ఫిజికల్ డైరెక్టర్ మహేష్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ,ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

### నెహ్రూనగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీని సన్మానించిన జ్యోతిరావు పూలే సేవా సంఘం ప్రతినిధులు



**ఉప్పల్,మే13 (సూర్యరేఖ)** రామంతపూర్ నెహ్రూనగర్ సంక్షేమ సంఘంకు ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్షులు ముత్తినేని జగదీష్,ప్రధాన కార్యదర్శి జి.ఇంద్రసేనాపతి, కోశాధికారి గాజుల సురేష్,లను జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రతినిధులు నెహ్రూనగర్ అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. నెహ్రూనగర్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సంఘాలను అన్ని పార్టీల నాయకులను కలుపుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు దిటి మల్లయ్య బి.నరసింహ కే.లక్ష్మణ్, ఎస్.మల్లేష్ యాదవ్,బి నరసింహ,పూనమ్ భాయ్,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యేలు



**ఉప్పల్,మే13(సూర్యరేఖ)** ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్,ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసన సభ్యుడు,టిటిడి బోర్డు మాజీ సభ్యుడు,సంఘ సేవకుడు నిగర్వి విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు దివంగత బండారి రాజిరెడ్డి చిత్రపటానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,లు పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ఉప్పల్ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.మంచికి మారుపేరైన బండారి రాజిరెడ్డి ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండారు నీలంరెడ్డి, బండారి జగన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### నాచారంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్,మే13 (సూర్యరేఖ)** నాచారం ఓల్డ్ విలేజ్ లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నాచారం ఓల్డ్ విలేజ్లో ఇదివరకు రూ.54 లక్షల రోడ్లు వేయడం జరిగిందని, మిగిలిన రోడ్ల కొరకు రూ.50 లక్షలు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని కార్పొరేటర్ పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్,భూపాల్ రెడ్డి,కట్ట బుచ్చన్న గౌడ్,విటల్ యాదవ్,రామకృష్ణ గౌడ్ బి.కృష్ణ వెంకటేష్ ఏ.ఈ. వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

### సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్..

**మూడు సైకిళ్లు,సెల్ ఫోన్ స్వాధీనం**



**ఉప్పల్,మే13 (సూర్యరేఖ)** సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితున్ని ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అడ్మిన్ ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం...మంగళవారం ఉదయం రామంతపూర్ డిమార్ట్ ప్రాంతంలో అనుమానాస్పదంగా సైకిల్ పై తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు చేసిన నేరాలను ఒప్పుకున్నాడు.ఆంధ్ర ప్రదేశ్ కర్నూల్ టౌన్ వీకర్ సెక్షన్ హనుమాన్ టెంపుల్ ప్రాంతానికి చెందిన సుంచు సాల్మన్ రాజు (46) కుషాయిగూడ ఏరియాలో ఫుట్ పాత్ లపై ఉంటూ క్యాటరింగ్ పనిచేస్తుంటాడు.అతని వద్ద నుంచి మూడు సైకిళ్లలో ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు.గత 20 రోజుల క్రితం ఉప్పల్లోని బాలాజీ ఎంక్లేవ్,సాయి రామ్ నగర్ కాలనీ,ధర్మపురి కాలనీ ప్రాంతాల్లో అర్ధరాత్రి సమయాల్లో సైకిల్ దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది.నిందితుడు గతంలో కుషాయిగూడ,కీసర,జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో సైకిల్ దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చాడు.ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్యను సన్మానించిన తాజ్ బాబా సేవ సమితి






ఉచిత కంటి పరీక్ష శిబిరం..

**బెల్లంపల్లి,మే13(సూర్యరేఖ)** లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐవిజన్ సెంటర్ బెల్లంపల్లి ఆవరణంలో మంగళవారం ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 15 మంది శుక్లాలను గుర్తించి వారిని ల్లయన్స్ ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ చేస్తున్నట్లు క్లబ్ ట్రెజరర్ లైన్ ఆదర్శ్ వర్ధన్ రాజ్ క్లబ్ సెక్రటరీ లైన్ పైడాకుల రాజన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య,మాజీ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాస్,తాజ్ బాబా వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆరోగ్యమే బుజ్జాయికి శ్రీరామరక్ష






సిడిపిఓ హేమభార్గవి

**శివంపేట,మే13 (సూర్యరేఖ)** అంగన్వాడి టీచర్లు గృహ సందర్శన నిర్వహించి పిల్లల తల్లిదండ్రుల కు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమా భార్గవి తెలిపారు. మంగళవారం శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల లింగోజిగూడ తండా, అల్లిపూర్ తండా,రత్నాపూర్ అంగన్వాడి కేంద్రాల ను సందర్శించి అక్కడ ఉన్న అతి తీవ్ర లోప పోషణ పిల్లలని ఎత్తు బరువులు స్వయంగా చూసి వారి తల్లిదం డ్రులతో సమావేశమై పిల్లలకు లోప పోషణ రావడానికి కారణాలు గురించి తల్లిదండ్రులకు వివరించారు.తల్లికి గర్భం దాల్చినప్పుడు లేదా డెలివరీ సమయంలో సమయంలో ఏమైనా సమస్యలు వచ్చాయా లేదా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని పిల్లలపై ఆరోగ్యం గురించి నిర్లక్ష్యం చేయవద్దు అని తల్లి ఆరోగ్యం మీ బుజ్జాయికి శ్రీరామరక్ష అని తెలియజేశారు.పిల్లలకు ఎలాంటి ఆహారం తినిపించాలో ఏ సమయానికి ఎంత మోతాదులో తినిపించాలో వారికి వివరంగా తెలియపరచడం జరిగింది.పిల్లలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే స్థానిక పీహెచ్ సిడాక్టర్ వద్దకు తీసుకెళ్లి పరీక్షలు చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల సూపర్వైజర్ వసుమతి, సంతోష, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# శ్రీసాయి నర్సింగ్ హెూమ్ తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు






**నిజాంపేట,మే13(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని శ్రీసాయి నర్సింగ్ హెూమ్ ను మంగళవారం నర్సాపూర్ మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సృజన,మెదక్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అనిలా సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విశ్వసనీయ సమాచారం మేరకు హాస్పిటల్ లో అనుమతి లేకుండా గర్భిణీ స్త్రీలకు అపర్షన్లు చేస్తున్నారని హాస్పిటల్ పై ఫిర్యాదు రావడంతో హాస్పిటల్ ను అకస్మిక తనిఖీలు చేపట్టి రిజిస్టర్,లను పరిశీలించడం జరిగిందన్నారు.ఇట్టి నివేదికను డిఎంహెచ్ఓ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రగతి ధర్మారం డాక్టర్ హరిప్రియ,సిహెచ్ఓ కొండయ్య,హెచ్ఇఓ రామారావు,వెంకటేశ్వర్ రావు, ఏఎన్ఎం బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ దారుణ హత్య



**రామాయంపేట,మే13 (సూర్యరేఖ)** రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారులో మంగళవారం ఉదయం ఓ మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు రామాయంపేట పోలీసులకు సమాచారం అందించారు.ఈ విషయం తెలుసుకున్న రామాయంపేట ఎస్సై బాలరాజ్ పోలీసు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మహిళ మృతదేహాన్ని గమనించి అన్ని కోణాలో పరిశీలించారు.మహిళ హత్య ఏ విధంగా జరిగిందనే విషయాలను ఎస్సైని అడిగి తెలుసుకున్నారు.మహిళను దుండగులు తలపై బండరాయితో కొట్టి హత్య చేసి పడేశారని తెలిపారు.అంగవైకల్యం గల మహిళను ఎవరైనా ఎక్కడైనా హత్య చేసి ఇక్కడికి తీసుకొచ్చి మృతదేహాన్ని వదిలి వెళ్లారా లేదా ఇక్కడే మహిళను బండరాయితో మోది హత్య చేసి ఉంటారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ లో 100 శాతం ఫలితాలు..







**ఉప్పల్,మే13 (సూర్యరేఖ)** సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో హైదరాబాద్ ఉప్పల్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ బ్రదర్ జోసెఫ్ పసల తెలిపారు.పాఠశాలకు చెందిన ఆన ట్రెసా జోస్-484, వనపర్తి అనన్య-484 మార్కులు సాధించారు. పాఠశాలకు 147 విద్యార్థులలో 26 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా సాధించి సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెవరెండ్ జోసెఫ్ పసల అభినందించారు.

## బల్కంపేట ఎల్లమ్మ పూజ అనంతరం శివకుమార్ యాదవ్ భాజపా నేతలకు అన్న ప్రసాదం వితరణ..



**మెహిదీపట్నం,మే13 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం కో-కన్వీనర్ బుసబోయిన శివకుమార్ యాదవ్ మంగళవరం భక్తి శ్రద్ధలతో బల్కంపేట ఎల్లమ్మ పూజలు ఘనగా నిర్వహించి మొక్కులు తీర్చు కున్నారు.అనంతరం జియాగూడ కృష్ణవేణి టాలెంట్ స్కూల్,2 జేబస్ స్టాప్ దగ్గర గల గృహంలో బిజేపి నేతలకు ఆహ్వానించి అతిద్యమిచ్చారు.బిజేపి నేతలకు బుసబోయిన శివకుమార్ యాదవ్ స్వయంగా బల్కంపేట ఎల్లమ్మ బోనం,అన్న ప్రసాదం వితరణ గావించారు. సోదర, బిజేపి నేతల సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైనారు.

## రైతు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యపు రాశులను గాలికి వదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి



**మెహిదీపట్నం,మే13 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యపు రాశులను గాలికి వదిలేసి ప్రజాధనం 100 కోట్లు కార్చు చేసి అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నాడని అని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ టాకూర్ జీవన్సింగ్ ఆరోపించారు.ఈ సందర్భముగా అయన మాట్లాడుతు...రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదనీ అన్నారు.వేలాది మంది పోలీసులను,ప్రభుత్వ అధికారులను నియమించి అందాల రాశులకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడు.కానీ దేశానికి అన్నం పెట్టే రైతుల ఇబ్బందులను పట్టించుకోవడం లేదు హరీష్ రావు పేర్కొన్నారు.ఆఖరికి పాకిస్తాన్‌కు కూడా అప్పు పుడుతుంది కానీ రేవంత్ రెడ్డిని నమ్మి ఎవరూ అప్పు ఇవ్వడం లేదనీ జీవన్సింగ్ సెటైర్లు వేశారు.తాలు,తరుగుల పేరు మీద రాష్ట్రంలో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుంది అని జీవన్సింగ్ ఆగ్రహం వ్యక్తి చేసారు.

సూర్య


## మానవ సేవయే మాధవ సేవ

**ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నడిమిదొడ్డి రాజు**



**అందోల్,మే15(సూర్యరేఖ)** ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నడిమిదొడ్డి రాజు పుట్టినరోజు సందర్భంగా పేద పిల్లలకు బట్టలు,కడుపునిండా అన్నం పెట్టి మానవత్వం చాటుకున్నాడు.సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో అన్నదానం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు భారీగా హాజరై కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.రాజు కుటుంబానికి ఆ దేవుడు ఆయురారోగ్యాలతో చూడాలని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎక్సైజ్ అధికారుల తనిఖీలో మద్యం పట్టివేత



**శివంపేట,మే13(సూర్యరేఖ)** శివంపేట్ మండలంలోని చంది సికిందల పూర్,గోమారం,శివంపేట్ గ్రామాలలో మద్యం తనిఖీలు జరిగాయి. ఇందులో భాగంగా ఎక్సైజ్ అధికారులు మద్యాన్ని పట్టుకుని ఒకరిని అరెస్టు చేశారు.శివంపేట మండల కేంద్రంలో గల వైన్ షాపులో నిల్వను తనిఖీ చేశారు.గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## ఊరురా భూ బకాసురులు

**బాధితుల్లో అధిక శాతం పేదలే**



**కామారెడ్డి,మే13(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో అధికార అండతో అడ్డగోలుగా ఖాళీగా కనిపించిన భూమి నల్ల కబ్జా చేసేశారు.పేద ప్రజల పొట్ట కొట్టి తమ జేబులు నింపుకుంటున్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవునిపల్లి శివారులో దేవునిపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 1987లో ఆ భూమిని అమ్మేశాడు.సదరు వ్యక్తి ఆ భూమిని కొని లేఔట్ చేసి ప్లాట్లు పెట్టి ప్రజలకు విక్రయించాడు.ఇప్పుడు తాను ఈ భూమిని అమ్మనేలేదని భూమి అమ్మిన యజమాని తిరిగి కబ్జాలోకి వచ్చి ప్లాట్ల కొన్న వారిపై దౌర్జన్యం చేస్తున్నాడు.ప్లాట్ల యజమానుల హద్దులు పీకేసి చుట్టూ కాంపౌండ్ వాల్ కడుతున్నారన్నారు.భూమి అమ్మిన వ్యక్తి వీఆర్వోల మొదలుకొని తహశీల్దార్ల వరకు అందరినీ గుప్పిట్లో పెట్టుకుని కబ్జాకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.దీనికి తోడు భూమి అమ్మిన వ్యక్తికి మాజీ ప్రజా ప్రతినిధులు సపోర్టు చేస్తున్నారన్నారు.దీంతో ప్లాట్లు కొన్న యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.భూమి అమ్మిన వ్యక్తి ప్లాట్లు కొన్న వ్యక్తులు కోర్టును ఆశ్రయించారు.కోర్టులో కేసు నడుస్తుండగానే భూమి అమ్మిన వ్యక్తి దౌర్జన్యంగా ప్లాటు హద్దులు పీకేసి చుట్టూ కాంపౌండ్ వాల్ పెడుతున్నాడు.వీరికి మాజీ ప్రజా ప్రతినిధులు సహకారం అందజేస్తున్నారు.ఒక్కసారి లేటైన భూమి ప్లాట్లు విక్రయించి అమ్మేస్తారు.కొందరు వీఆర్వోల మొదలుకొని తహశీల్దార్ అండదండలతో అందర్నీ గుప్పెట్లో పట్టుకొని భూకబ్జాకు పాలుపడుతున్నాడు.ఇప్పటికైనా సంబంధిత శాఖ తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ప్లాటు యజమానులు కోరుతున్నారు.లేనియెడల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ,కామారెడ్డి శాసనసభ్యులు వెంకట రమణారెడ్డిని కలిసి తమ గోడును విన్నవించుకుంటామని బాధితులు తెలిపారు.ఏది ఏమైనా కామారెడ్డిలో ప్లాటు కొనాలన్నా,అమ్మాలన్నా ప్రజలు భయపడుతున్నారు.ఇలాంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రతినిధులను ప్రజాక్షేత్రంలో శిక్షించాలని తమకు న్యాయం చేయాలని బాధితులు తెలిపారు.లేని ఎడల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ గోడును వెల్లబోసుకుంటామని బాధితులు తెలిపారు.

## మహంకాళమ్మ ఆలయ మొదటి లవార్షికోత్సవ వేడుకలు..




**నిజాంపేట,మే13(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మున్నూరు కాపు కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి మహంకాళి అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ట ధ్వజ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహంకాళి అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవంలో భాగంగా గణపతి పూజ పుణ్యావ చనం అఖండ దీప స్థాపన,మూల యంత్ర జప హోమా యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.ఆ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహంకాళమ్మ వారిని వేడుకున్నామన్నారు. అనంతరం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు లక్ష్మి నారాయణ,ఆకుల తిర్మల్,బాజా కిష్టయ్య ఆకుల సత్తయ్య,ఆకుల దుబ్బరాజయ్య, బాజా తిరుమలయ్య,బాజా సత్తయ్య,బాజా రవీందర్,ఆకుల మహేందర్,బాజా రమేష్,మైపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా అధికారి హైమావతి..



**నిజాంపేట,మే13(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం జిల్లా వెల్ఫేర్ అధికారి హైమావతి అంగన్వాడి 4వ సెంటర్ ను సందర్శించారు.ఈ సందర్భంగా బరువు తక్కువ ఉన్న పిల్లలు(ఎస్ఏఎం) నామ మాత్రం బరువు తక్కువ ఉన్న పిల్లలు(ఎంఏఎం) పిల్లల బరువులు ఎత్తు,చూడడం జరిగింది.పిల్లల ఆహారపు అలవాటులపై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి,అంగన్వాడి టీచర్లు సునీత,రాణి లక్ష్మీనరసమ్మ పిల్లల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీఐ కమిషనర్ దేశపాల్ భూపాల్



**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో ఆర్టీఐ కమీషనర్ గా నియమితులు కావడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నివాసి దేశపాల్ భూపాల్ అన్నారు.రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీ నివాసి దేశాపాల్ భూపాల్ సోషల్ సర్వీస్ లో అపారమైన అనుభవం కల్గిన వారని,ప్రస్తుతం న్యాయవాదిగా పనిచేస్తున్న ఆయనను ఆర్టీఐ కమీషనర్ గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## జానపద కళలను ప్రోత్సహిస్తున్న యువ నాయకుడు..



**శివంపేట్,,మే13 (సూర్యరేఖ)** జానపద కళలు మన సంస్కృతిని,చరిత్రను తెలియజేసే ఒక అద్భుతమైన కళా రూపాలు.ఈ కళలు సమాజానికి వినోదం,ఆహ్లాదం పంచడమే కాకుండా,ప్రజల జీవనోపాధికి కూడా తోడ్పడతాయి. శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలో మే నెలలో 16,18 తేదీలలో గ్రామంలో ఎల్లమ్మ కథ చెప్పనున్నారు.దానికోసం వారు చాలా రోజుల నుండి సాధన చేస్తున్నారు.కనుమరుగైపోతున్నంటి కళాకారుల నాట్య కథలు (ఎల్లమ్మ కథ) పిల్లుట్ల గ్రామంలో కళాకారుల బృందాని ప్రోత్సహిస్తూ వారికి తనవంతుగా రూ.5 వేలు బహుమతి రూపంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళిగౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిడాల శంకర్,పిల్లి మధు పెద్దపులి సతీష్,బాసంపల్లి నరసింహులు,తలారి హనుమంతు గులేగారి రవి,పిల్లి నరేష్ ,మస్కూరి కన్నయ్య,కమ్మరి వినయ సంద్ర విష్ణు,కొత్తపల్లి నాగేష్,బెస్త శ్రీకాంత్,గ్రామ పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

## బిజెపి నేత పద్మారెడ్డికి నివాళులర్పించిన బిజెపి నేతలు..

**పద్మారెడ్డి పార్థివ దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన ప్రభాకర్**



**ఉప్పల్,మే13(సూర్యరేఖ)** కరుడుగట్టిన జాతీయవాది,స్వయం సేవక్ గా, రాజకీయ నాయకుడిగా,సామాజిక కార్యకర్తగా,నాచారం ప్రజలకు,ఉప్పల్ నియోజకవర్గ పౌరులకు,రంగారెడ్డి జిల్లా కార్యకర్తలకు,పూర్వ జీ నల్గొండ జిల్లాలో అనేకమందికి సేవలందించిన అంపాల పద్మారెడ్డి మరణం సమాజానికి, బిజెపికి,నాచారానికి తీరని లోటు.వారి ఆత్మకు సద్గతి ప్రాప్తించాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పూశోకతప్త హృదయంతో బిజెపి శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు.పద్మారెడ్డి పార్థివదేహంపై బిజెపి పార్టీ జెండాను కప్పి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ నివాళులు అర్పించారు.మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు,ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య,లు పద్మారెడ్డి పార్ధివ దేహానికి నివాళులు అర్పించారు. అదేవిదంగా పద్మారెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్ కాల్ ద్వారా పరామర్శించి సానుభూతి తెలిపిన కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి బండి సంజయ్ కుమార్,హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ,త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేన రెడ్డి,అంతిమయాత్రలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పాల్గొన్నారు

## గోల్కొండ జిల్లా పరిధిలోని మండలాల బిజెపి అధ్యక్షుల నియమకం..



**మెహిదీపట్నం,మే 13 (సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా పరిధిలోని మండలాల బిజెపి అధ్యక్షుల నియమాకం గావించి జాబితాలను విడుదల చేయడం జరిగిందని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు టి.ఉమా మహేంద్ర తెలిపారు.ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని విడుదల చేసి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.గోల్కొండ జిల్లా పరిధిలో అయ మండలాల బిజెపి అధ్యక్షులుగా నానల్ నగర్ మండల అధ్యక్షుడిగా జి.బాలాజీ,టోలిచౌకి మండల అధ్యక్షుడిగా బొమ్మల శ్రీకాంత్,ఝూన్సీ బజార్ మండల అధ్యక్షుడిగా నితేష్ అగర్వాల్,పురానాపూల్ మండల అధ్యక్షుడిగా కే. ప్రకాష్,లు నియమితులయ్యారని,ఈ నియామక పత్రాల ఉత్తర్వులు వెంటలే అమలులోకి వస్తాయని గోల్కొండ జిల్లా అధ్యక్షులు టి.ఉమా మహేంద్ర అధికారికంగా జారీ చేశారు.


# ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు




బోనమెత్తి సందడి చేసిన కంతారెడ్డి తిరుపతిరెడ్డి




**నిజాంపేట,మే13(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మున్నూరు కాపు కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి మహంకాళి అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో మంగళవారం పోచమ్మతల్లికి బోనాల ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై బోనం ఎత్తుకొని సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలోని ప్రజలు భక్తి మార్గంలో పయనించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆలయాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమని ప్రతిరోజు అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించాలన్నారు. అమ్మవారి కృపతో మెదక్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం నిజాంపేటలో ఆరోగ్యం క్షీణించి మరణం చెందిన బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు ముస్తఫా కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ. 25 వేలను ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి,బాజా చంద్రం,అందే కొండల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్రెడ్డి భాస్కర రావు, నాగరాజు సంగుస్వామి ఆకుల మహేష్ మావురం రాజు,గోపరి నర్సింలు రాములు గౌడ్,శ్రీకాంత్ సాగర్ నారా గౌడ్ నగేష్ రాము లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి నేత స్వర్గీయ పద్మా రెడ్డికి నివాళులర్పించిన నాచారం కార్పొరేటర్ శాంతి జెన్ శేఖర్



**ఉప్పల్,మే13 (సూర్యరేఖ)** బిజెపి రాష్ట్ర నాయకులు స్వర్గీయ అంపాల పద్మా రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని పద్మారెడ్డి పార్థివ దేహానికి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పద్మారెడ్డి రాజకీయాల్లో వేరువేరు పార్టీలో ఉన్నా కూడా ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయాల్లో అన్ని పార్టీలు నాయకులతో కార్యకర్తలతో చాలా స్నేహపూర్వకంగా ఉండేవారని బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేఖర్ గుర్తు చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## ప్లాట్ల యజమానులకు జనసేన పార్టీ అండ

గాంధీ నాయక్



**కామారెడ్డి,మే13(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో కబ్జాకు గురైన ఫ్లాట్ల యజమానులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు గాంధీ నాయక్ తెలిపారు. నిరుపేద ప్రజలు పిల్లల చదువుల కోసం పిల్లల పెళ్లిళ్ల కోసం పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేస్తే అమ్మిన వ్యక్తి వచ్చి ఈ భూమి నేను అమ్మలేదని దౌర్జన్యం చేస్తూ ఫ్లాట్లు హద్దులు పీకేస్తూ ప్లాట్ల యజమానులపై దుర్భాషలాడుతూ,యదేచ్ఛగా హద్దులు పీకేస్తూ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నాడు. వీరికి మాజీ ప్రజా ప్రతినిధులు సపోర్ట్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ప్లాట్ల యజమానులకు సపోర్ట్ చేసి వారికి న్యాయం చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేశారు. లేనియెడల జనసేన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తామని వారు తెలిపారు. కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న భూ మాఫియా కోసం రేవంత్ రెడ్డికి విన్నవించుకుంటామని జనసేన నాయకులు తెలిపారు.

# కన్నుల పండుగగా నల్లంపల్లి రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు






**అందోల్,మే13(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం నల్లంపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. గుడి నిర్మాణం చేపట్టినప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా గ్రామంలోని కులమతాలకతీతంగా బోనాలు నిర్వహిస్తున్నారు. ఆడపడుచులు నెత్తిపై పెట్టుకుని శివశక్తుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో డప్పు చప్పులతో గ్రామంలోని పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరు శివారులో గల బీరప్ప స్వామి దేవాలయం దగ్గరలో వున్న రేణుక ఎల్లమ్మ తల్లికి ఆడపడుచులు ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామం నుంచి ఒక కిలోమీటర్ వరకు భక్తి శ్రద్దలతో నెత్తిపై బోనాలు పెట్టుకొని ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. గ్రామంలోని ప్రజలు పాడి పంటలు బాగా పండాలని అన్నదమ్ములవలే కలిసి మెలసి ఏ ఒక తారతమ్యం లేకుండా పిల్లాపాపలతో చల్లగా చూడాలని గ్రామ ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. మొక్కులు చెల్లించిన అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని తీర్త ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొల్లా అంజయ్య,డీసీఎం యస్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ చైర్మన్ సిద్దప్ప పాటిల్ నల్లపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ కృష్ణ,మాజీ ఎంపీటీసీ మనీల్,డాక్టర్ అంజిరెడ్డి బక్కరెడ్డి అంజిరెడ్డి రాజుకుమార్,శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ అసిఫ్ అన్వర్ మొహమ్మద్,జూనియర్ అసిస్టెంట్ బోయిని శ్యామ్,నత్కరి రాములు బోయిని శేఖర్,కల్గొండరాజు,బర్దిపురం వీరన్న కృష్ణ సూరయ్య,సుదర్శన్,అనిల్ కుమార్ కాంతు శ్యామ్,గువ్వా శ్రీను,సిద్దు రాము శేఖర్ కుమార్,ప్రశాంత్,శ్రీను,బి.విట్టల్,రవి బోయిని శ్రీను,నవీన్, బీచ్చన్న బోయిని సతీష్ బోయిని నందునత్కరి శేఖర్,చాకలి శ్రీను,తోకల రవి బోయిని శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృదేవోభవ ఆశ్రమంలో అన్నదానం..





**రాజేంద్రనగర్,మే13 (సూర్యరేఖ)** నాదర్ గుల్ లోని మాతృదేవోభవ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మధుబన్ కాలనీలో ఆమె నివాసంలో కుమారులు అమ్మకు ప్రత్యేకంగా నిర్మించిన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తన తల్లి రాసరి విజయలక్ష్మి 4వ వర్ధంతిని పురస్కరించుకుని 150 మంది అనాధాలకు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకు న్నారు. కష్ట కాలంలో మానవతవాదులంతా ముందుకొచ్చి పేదలకు, అనాధలకు అండగా నిలవాలని రాసరి ప్రశాంత్ గౌడ్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భర్త రాసరి జంగయ్య,కుమారులు రాసరి శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్,ప్రశాంత్ గౌడ్,కొడుకులు రాధా యశోద రజిని మనుమరాళుమనవరాలు తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికల అభివృద్ధికి ప్రత్యేక కృషి..

రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో స్మశానవాటిక అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ప్రాంతంలో శ్మశానవాటిక స్థలం కబ్జాకు గురైందని కార్పొరేటర్ దృష్టికి తీసుకొని రావడంతో వడ్డెర సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్మశానవాటికకు సంబంధించిన పనులపై జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ప్రధానంగా ప్రహరీ గోడ కాంపౌండ్ వాల్ వెయిటింగ్ హాల్ బోర్ త్రాగునీరు టాయిలెట్లు మరుగు దొడ్లు తదితరి అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్మశాన వాటికకు సంబంధించిన అభివృద్ధి పనుల మంజూరుకై పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే పంపించాలని అధికారులకు ఆదేశించారు. డివిజన్ వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,ఎక్కడా నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నామని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పలు ప్రాంతాల్లో స్థానికులను వేధిస్తున్న ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంపంగి నరసింహ, సంపంగి బలరాజ్ శ్రీను బోధస్ హరి కృష్ణ,బోధస్ శ్రీను,బోధస్ రాజు వల్లేపూ ప్రసాద్,సురేష్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి,దండుగుల ప్రసాద్,ఇంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళి నాయక్ చిరస్మరణీయుడు






**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)** దేశ రక్షణలో రక్షణ విధులు ఎనలేనివని,వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా శత్రుమూకలను ఎదిరించి మనకు అండగా ఉన్నారని ఐక్యత వెల్ఫేట్ అసోసియేషన్ అధ్యక్షులు డి.రమేష్ అధ్యక్షులు పి. వెంకటేష్,ఉపాధ్యక్షులు డి. ఆంజనేయులు రమాకాంత్,లు కొనియాడారు. కాశ్మీర్ బార్డర్లలో పాకిస్తాన్ ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాటం చేస్తూ వీర మరణం పొందిన మురళి నాయక్ యావత్తు భారత ప్రజలకు ఘనంగా నివాళు లర్పించారు. మంగళవారం రాత్రి శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో మురళి నాయక్ అమర్ హై అంటూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తాలో మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుతం భారతదేశం పాకిస్తాన్ ఉగ్రవాదుల మధ్య జరుగుతున్న యుద్ధం సరైంది కాదని ఉగ్రవాదులకు పాకిస్తాన్ అండగా ఉండటం విచారకరమన్నారు.ఆక్రమిత కాశ్మీర్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు భారత సైనికులపై కాల్పులు జరపడం ఎంతవరకు సమయమని ప్రశ్నించారు. పాకిస్తాన్ ఆడుతున్న నాటకాలను భారత ప్రభుత్వం ఏమాత్రం సహించదని నరేంద్ర మోడీ వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో అనిల్ కుమార్,గోపాల్ రెడ్డి,రమాకాంత్,సిద్ధం శ్రీనివాస్ శ్రీనివాస్ రమేష్,పెద్ద సంఖ్యలో యువకులు ఉన్నారు.

# అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే





**ప్రజా సమస్యలు అధికారులకు పట్టవా.?**
**పడకేసిన సమస్యలు..పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు**
**కాంగ్రెస్ పాలనలో దుస్థితిలో రాజేంద్రనగర్ సర్కిల్ ..**
**ఇబ్బందుల్లో జనం**
**గ్రేటర్ లో ఉన్నామా..పల్లెటూర్లో ఉన్నామా..!**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు**
**ఎస్.వెంకటేష్ కురుమ**

**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)** సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు ఆ కాలనీ వైపు ఇప్పటికపోవడంతో కాళీ ప్రజల దిన స్థితిని చూసి మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.శుభోదయం మైలార్ దేవ్ పల్లి పేరిట ప్రారంభించిన కార్యక్రమాన్ని మంగళవారం వినాయక్ నగర్ లో నాయకులు పర్యటించి బస్తీలోని సమస్యలను తెలుసుకున్నారు.బస్తీలో కనీస అవసరాలు అయినా సిసి రోడ్లు,మంచినీటి సదుపాయం,విద్యుత్ దీపాల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే తన సొంత డివిజన్ లోని సమస్యలనే పట్టించుకోవడం లేదని,ఇక నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు.ఏ బస్తీకి వెళ్లిన ప్రజలు సమస్యలను ఏకరువు పెడుతున్నారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఎమ్మెల్యే సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన వారికి ఏ మాత్రం లేదన్నారు.బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు.వినాయక నగర్ కాలనీ గ్రేటర్ హైదరాబాద్ లో ఉందా పల్లెటూర్లో ఉందా అనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు.నగరం నడిబొడ్డున ఉన్న వినాయక్ నగర్ సమస్యలు పట్టించుకునే అధికారులు లేరన్నారు.సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న వినాయక్ నగర్ వాసుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా అక్కెం రాఘవేందర్ యాదవ్,రాము యాదవ్,రాజేష్ యాదవ్,చిరంజీవి,యాదగిరి భాస్కర్,అరుణ్ ముది రాజ్,ఎడ్ల కాడి సూర్యం కొంపల్లి జగదీష్ గంజి రాజు,ఈర్లపల్లి ప్రవీణ్, భగవాన్ దాస్ సరితా మహేష్ రాజు వెంకటరమణ,రాజు,అశోక్ కుమార్ మల్లేష్ శేఖర్ భూదేవి,అరుణ్ రెడ్డి, లక్ష్మీదేవమ్మ, పారిజాతం తదితరులు పాల్గొన్నారు.




## కామారెడ్డి పురపాలక సంఘ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం



**కామారెడ్డి,మే13(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 49 వార్డుల్లో 532 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వాటిని పరిశీలించి కలెక్టర్ ఆశీష్ ఆదేశాల మేరకు ప్రొసీడింగ్ పత్రాలను మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.400 నుండి 600 గజాల స్థలంలో ఇంటిని నిర్మాణం చేపట్టాలని తెలిపారు.విడతల వారీగా నిధులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.బెస్మెంట్ లెవెల్లో లక్ష రూపాయలు,లెంటల్ లక్ష రూపాయలు,స్లాబ్ లెవల్లో రూ.2 లక్షల రూపాయలు ఇల్లు పూర్తి అయిన తర్వాత మిగతా రూ.లక్ష రూపాయలు మొత్తం రూ.ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మంగళవారం మున్సిపల్ పరిధిలో ఒకటో వార్డులో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అంద జేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి,ఏఈ అశోక్ రాజేందర్, ఇందిరమ్మ,లబ్ధిదారులు,ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి బోర్ వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రామయంపేట,మే13(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు త్రాగునీటి సమస్య పరిష్కారం దిశగా మొదటి వార్డులో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రబాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయ కొట్టి బోరు వేయడం ప్రారంభించడం జరిగింది.50 అడుగుల లోతు వరకు బోరు వేయగా పుష్కలంగా నీరు రావడం జరిగింది.150 అడుగుల వరకు బోర్ వేశారు.నీళ్లు పుష్కలంగా రావడంతో వార్డు ప్రజల సంతోషం వ్యక్తం చేశారు.నీటి సమస్య పరిష్కారం చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు మంచి మనస్సుతో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు సుప్రబాత రావు,రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భైరం కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,చింతల స్వామి గావు భాస్కర్,బొట్ల బాబు,భైరం శంకర్,అసాది రాజు,పార్టీ కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కిరాణ షాపుల్లో బ్రాండ్ల పేరిట నకిలీ సరుకులు .?

**కొన్ని దుకాణాల్లో బెల్లం కడ్డీల అక్రమ నిల్వలు..**
**కల్తీ నూనెను బ్రాండ్లుగా చెలామణి.?**
**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం..**



**ముస్తాబాద్,మే13(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కొలువైన కొన్ని కిరాణా దుకాణాల్లో అధికారులు తనిఖీలు లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రెచ్చిపోతున్న సంగతి తెల్సిందే..కొన్ని కిరాణా దుకాణాల్లో బెల్లం కడ్డీలను అక్రమంగా నిల్వ ఉంచి బహిరంగంగా అమ్మకాలు జరుపుతుండటం శోచనీయంగా మారింది.మండల కేంద్రంలోని కొన్ని కిరాణా దుకాణాల్లో కల్తీ నూనెల అమ్మకం జోరందుకుందనే వార్తలు మండలలంలో హాట్ టాపిక్ గా మారింది.కల్తీ నూనె ,బల్క్ నూనెను రహస్యంగా బ్రాండ్ పేరుతో ఉన్న పీపాలో ఆ కల్తీ నూనె నింపి అధిక రేట్లకు అమాయక ప్రజలకి అంట గడుతున్నారని ప్రజలు కొనుగోలు దారులు ఆరోపిస్తున్నారు.ఇలానే జరిగితే ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లే..అధికారులు దుకాణాల్లో గోదాముల్లో విస్తృతంగా తనిఖీలు చేపడితే లక్షల విలువైన నకిలీ సరుకులు పట్టుబడతాయి.

# వీరజవాన్ల త్యాగం మరువలేనిది





బిజెపి రాష్ట్ర మహిళా కౌన్సిల్ సభ్యులు కొమిరెడ్డి ఉమామహేశ్వరి రెడ్డి

**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)** దేశ సేవ కోసం అమరులైన వీర జవాన్ల త్యాగం మరువలేనివని బిజెపి రాష్ట్ర మహిళా కౌన్సిల్ సభ్యులు కొమిరెడ్డి ఉమామహేశ్వరి రెడ్డి అన్నారు.మంగళవారం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ ఫ్రెండ్స్ కాలనీలో మృతిచెందిన సైనికుల నివాళి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా న్యూ ఫ్రెండ్స్ కాలనీ నుంచి జన చైతన్య మెయిన్ రోడ్డు వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...సైనికుల ప్రాణత్యాగాలతో దేశం గర్విస్తోందని కోనియాడారు.కులమతాలకు అతీతంగా మనమందరం ఏకమై దేశ రక్షణను బాధ్యతగా భావించాలన్నారు.దేశ రక్షణలో అమరులైన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహితా వెల్ఫేర్ సొసైటీ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# హైడ్రా అనేది కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకులకేనా

భూకబ్జాలపై సీతక్కకు వినతి పత్రం ఇచ్చిన భవన నిర్మాణ కార్మికులు..

తెలంగాణ సీఎం ప్రవేశపెట్టిన హైడ్రా అక్రమార్కుల అందరికీ వర్తించదా..?

మంచిర్యాలకు వచ్చిన హైడ్రా జన్నారం మండలానికి రాదా.?

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,మే 13 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయానికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 374లో 5,8 ఎకరాల చెరువు శిఖం ప్రభుత్వ భూమితో పాటు ఇందన్ పెల్లి గ్రామం సర్వేనెంబర్ 105,106లో మండలానికి చెందిన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూమి కబ్జా చేసి అమ్ముకోవడానికి ప్రయత్నిస్తున్నారు. విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని భావన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ముల్కల ప్రభాకర్,తౌటు సంజయ్,లు మంగళవారం జన్నారం మండల కేంద్రానికి వచ్చిన మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు.ఈ విషయమై ఇప్పటికి చాలాసార్లు జన్నారం తాసిల్దార్ కార్యాలయం,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి.ఈ,మంచిర్యాలజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం ద్వారా విన్నవించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని.అధికారులలో ఎలాంటి చలనం లేదని ఆమె దృష్టికి తీసుకెళ్లారు.మీరు పరిశీలించి కబ్జాకు గురైన భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేసి,ఆ భూమి చుట్టూ కంచ ఏర్పాటు చేసి తమకు తగిన న్యాయం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు సీతక్కతో వేడుకున్నారు.ఓవైపు ఇంత మంది అధికారులకు వేడుకుంటున్న ఎవరు స్పందించకపోవడానికి కారణం ఏమిటి అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి చెరువులలో భవనాలను నిర్మిస్తూ ఉంటే అధికారులకు తెలిసిన తెలియనట్టుగా వ్యవహరించడం వెనుక మతాలాబు ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మొదట్లో మంచిర్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన హైడ్ర ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడ కూడా కనిపించడం లేదని,ఇది కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా ఉన్నటువంటి వారి మీదనే ఈ హైడ్రా ఉపయోగిస్తున్నారా..!లేక ప్రభుత్వ చెరువులు భూములను కబ్జా చేసి అమ్ముకుంటున్న,ఇండ్లు నిర్మించుకుంటున్న భూకబ్జా దారుల అందరికీ ఈ హైడ్ర సిస్టం వర్తించదా..!అనే ప్రశ్న పలు ఊరిలో రేకెత్తిస్తున్నట్లు తెలుస్తుంది.జన్నారం మండలంలో చాలా చెరువు భూమి,ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు తెలుస్తుంది.అయినా కొంతమంది సంఘ నాయకులు అధికారులతో ఎంత విన్నవించుకున్న ఫలితం శూన్యం.ప్రభుత్వానికి సంబంధించిన నాయకులు కబ్జాలు చేస్తే వారిపై చట్టరీత్యాచార్యులు ఉండవా..ఇల్లు గూడు లేని పేదవారు చిన్న గుడిసె వేసిన పోలీసుల సహాయంతో పది నిమిషాలలో తీసివేయించే అధికారులు ఎకరాలలో భూమి కబ్జాకు గురవుతుంటే స్పందించకపోవడానికి కారణం కాంగ్రెస్ నాయకులకు,అధికారులు దత్తుగా మారడం లేక రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముడుపోయారా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మంత్రి శీతక స్పందించి జన్నారం మండల కేంద్రంలో కబ్జాకు గురైన భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని,కొంతమంది భూకబ్జాదారులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి జై కొడుతూ..తమ భూకబ్జాల వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నట్లు వారు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విలువైన భూములను కాపాడాలంటే జన్నారంకు హైడ్రా అవసరం ఎంతో ఉందని తెలుస్తుంది.

# ఈటల చరిత్ర అందరికి తెలిసిందే

జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా..

జగ్గారెడ్డి పై ఆరోపణలపై రెండు రోజులు సమయం ఇస్తున్నాం చర్చకు సిద్ధం కావాలి

సంగారెడ్డి కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ సవాల్



**సంగారెడ్డి :** మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని జగ్గారెడ్డికి ఈటెలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, సంగా రెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రామచంద్రపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి విషయంలో అదేవిధంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సమయంలో జరిగిన యుద్ధం వాతావరణంపై వివరించడం జరిగిందన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రంగా తీవిమర్శించడం జరిగిందని తెలిపారు. దానిని ఖండించిన తమ నాయకుడు జగ్గారెడ్డి పై కొంతమంది ఈటెల రాజేందర్ చెంచాలు అవగాహన రైతంగా ఇస్తానుసారంగా మాట్లాడడం సరికాదని తెలిపారు. జగ్గారెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేయడం వారి స్థాయికి తగదని వివరించారు. జగ్గారెడ్డి చేస్తున్న ప్రజాసేవ జిల్లాలోని కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. ఈటల రాజేందర్ కమ్యూనిస్టు సిద్ధాంతాలతో రాజకీయాల్లో వచ్చిన ఆయన పార్టీలు ఎందుకు మారడం జరిగిందో బహిరంగంగా చెప్పాలని తెలిపారు. అదే మాదిరిగా టిఆర్ఎస్ పార్టీలో ఆయనని కెసిఆర్ ఎందుకు సస్పెండ్ చేశారు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని వివరించారు. ఈ విషయం తమ నాయకుడు జగ్గారెడ్డి పై విమర్శలు చేస్తున్న చెంచాలకు తెలియదా అని ప్రశ్నించారు. తన అక్రమార్జన లను కాపాడుకోవడానికి కోసమే ఈటల రాజకీయాలు చేస్తున్నారని అది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. నిరుపేదల రైతుల భూములను కాజేసిన చరిత్ర ఈటెలదని తెలిపారు. బిజెపి పార్టీలో ఆయనకు సరైన గుర్తింపు లేకపోవడంతో తన ఉనికిని కాపాడడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. మొదట తమ నేత జగ్గారెడ్డి పై విమర్శలు మొదట ఈటల చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఈటల కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తమ నాయకుడు జగ్గారెడ్డి ప్రజల కోసం పనిచేస్తున్నాడని తెలిపారు. డబ్బుల కోసం, అధికారం కోసం అని ఎప్పుడు పాకలాడలేదని వివరించారు. నిరుపేదల కోసం ఆయన జీవితాన్ని దారబోస్తున్నారని తెలిపారు. అప్పులు చేసి మరి ప్రజలకు సేవ చేస్తున్నారని సంగతి ప్రజలందరికీ తెలుసు అని తెలిపారు. అలాంటి నాయకుని పై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈటెల చెంచాలు చేసిన ఆరోపణలపై తాము బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మీ నాయకుడు ఈటల రాజేందర్ ను తీసుకొని వస్తే పటాన్ చెరు లో అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు తమ సిద్ధమని తెలిపారు. జగ్గారెడ్డి పై ఆరోపణలు చేసిన రాజేందర్ చెంచాలకు రెండు రోజులు సమయం ఇస్తామని చర్చకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా సంగారెడ్డి ప్రజలకు సేవలు అందించిన జగ్గారెడ్డిని విమర్శించే ముందు మీ స్థాయిని ఒక్కసారి చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్, నాయకులు అక్కలి శ్రీనివాస్, జగన్, రామ్ రెడ్డి, మల్లేష్ తదితరులు ఉన్నారు

## ఈనెల 23న నల్ల పొచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన..



**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు,ప్రణవ భక్త సమాజం సభ్యులు వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం దేవాలయ ఆవరణలో మహోత్సవాల పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.దేవాలయంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలను వివిధ రకాల పూలు,విద్యుత్ దీపాలను అందంగా ముస్తాబు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ నెల 21 వ తేదీన బుధవారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచకం మాతకపూజ,గోపూజ,పంచగవ్యప్రసన్యం ధీక్షారాధన,అఖండ దీపారాధన యాగశాల ప్రవేశం,సాయంత్రం 5 గంటల నుంచి వివిధ పూజలు ఉంటాయని నిర్వాహకులు వివరించారు.అలాగే 22 వ తేదీన మండప పూజలు,మూలమంత్ర జపం రుద్ర హోమం క్షీరాధ్వనం జలదివాసం హోమాలు,సాయంత్రం 5 గంటకు మూలమంత్ర హోమాలు ఫలపున్వది శయాదివాసలు,23వ తేదీన శుక్రవారం ఉదయం 5 గంటలకు మండప పూజలు,హోమాలు అగస్యసంగర్తనాసం రత్న న్యాసం,బోజన్యాసం ధాతున్యాసం ఉదయం 7.36 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, విగ్రహప్రతిష్ట,కలశ ప్రతిష్ట,ఉదయం 9 గంటలకు కళాణ్యాసం నేత్రమేళనం,10 గంటలకు బలిప్రధానం,ధేను దర్శశనం జయ్యాదిహోమం పూర్ణాహుతి,11 గంటలకు కుంభాభిషేకం బ్రాహ్మణ ఆశీర్వచనం హారతి,మంత్రపుష్ప తీర్థప్రసాద వినియోగం మహాఅన్నతర్పణం,12 గంటలకు మహా అన్నదానం ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టపన మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు,హైదర్‌గూడ ప్రణవ భక్త సమాజం సభ్యులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..



**రాజేంద్రనగర్,మే13(సూర్యరేఖ)** పొడి గంజాయిని కలిగి ఉన్న ఓ నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.వివరాల ప్రకారం. డిప్యూటీ కమిషనర్ రంగారెడ్డి దశరథ్,డీపీఈఓ కృష్ణప్రియ,శ్రీనివాస్ రెడ్డిల పర్యవేక్షణలో ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా దిలీప్ జెనా నిందితుడు సుదీప్ కుమార్ జెనా పీవీ నర్సింహ్మ రావు ఎక్స్ ప్రెస్ వే వద్ద డ్రై గంజాయి కేసును గుర్తించారు.అతని వద్ద నుంచి 11.825 కిలోల పొడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.విచారణలో నిందితుడు తన స్వస్థలం నుండి తెలియని వ్యక్తి నుండి గంజాయిని సేకరించాడని రాజేంద్రనగర్ మండలం చింతల్‌మెట్‌లోని ఆరాంఘర్‌కు చెందిన గంజాయి విక్రేతలకు కూడా సరఫరా చేసేవాడని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ మేరకు నిందితున్ని రిమాండ్‌కు తరలించారు.

## సీబీఎస్ఈ టెన్త్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా 42 లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సీబీఎస్సీ10, 12 తరగతుల ఫలితాలు మంగళవారం (మే 13) విడుదలయ్యాయి. ఈ రోజు ఉదయం తొలుత 12వ తరగతి ఫలితాలు విడుదల చేసిన బోర్డు.. 2 గంటల తర్వాత పదో తరగతి ఫలితాలు కూడా వెల్లడించింది. బోర్డు మంగళవారం ఈ రిజల్ట్స్ ప్రకటించింది. పరీక్షలకు హాజరైన విద్యార్థులు సీబీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ ఇఎబవతీవబబీశ్రీబిబ.నితిఇ.తిని, ఇఎబవ.ణనీల.తిని, తీవబబీశ్రీబిబ.ఇఎబవ.నితిఇ.తినిల ద్వారా తమ ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా ఫలితాలను చెక్ చేసుకోవచ్చు.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 2024-25 విద్యాసంవత్సరానికి 10వ తరగతి బోర్డు పరీక్షలకు దేశ వ్యాప్తంగా 2,371,939 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,221,636 మంది ఉత్తీర్ణులయ్యారు. అంటే మొత్తం 93.66 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది 2024 కంటే 0.06 శాతం ఎక్కువ అని సీబీఎస్సీ ఒక ప్రకటనలో తెలిపింది. 1.99 లక్షలకు పైగా అభ్యర్థులు 90 శాతానికి పైగా స్కోరు సాధించగా, 45 వేలకు పైగా అభ్యర్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించారు. ఫిబ్రవరి 15 నుంచి మార్చి 18 మధ్య ఈ పరీక్షలు జరిగాయి.సీబీఎస్సీ 10వ తరగతి ఫలితాల్లో త్రివేండ్రం 99.79 శాతం ఉత్తీర్ణతతో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదు చేసింది. ఆ తర్వాత స్థానంలో విజయవాడ, బెంగళూరు, చెన్నై, పూణే ఉన్నాయి. అబాఇ విడుదల చేసిన ఫలితాల్లో గౌహతి 84.14 శాతం ఉత్తీర్ణతతో అట్టడుగున ఉంది.12వ తరగతితోపాటు, 10వ తరగతి బోర్డు పరీక్ష ఫలితాల్లో కూడా బాలికలు సత్తా చాటారు. పదో తరగతిలో బాలికల ఉత్తీర్ణత శాతం 95 శాతం కాగా, బాలుర విషయంలో ఇది 92.63 శాతం. విద్యార్థుల మధ్య అనారోగ్యకరమైన పోటీని తగ్గించే లక్ష్యంతో సీబీఎస్సీ మెరిట్ జాబితాను విడుదల చేయలేదు. జాతీయ స్థాయిలో టాపర్ల పేర్లను కూడా జారీ చేయలేదు.

## లముంబైలో సెకండ్ లుక్ టెస్ట్..

# హెవీ మేకప్‌తో

# అల్లు అర్జున్ మల్టీపుల్ గెటప్స్



పుష్ప2 చిత్రంతో తన ఇమేజ్‌ని అమాంతం పెంచుకున్న అల్లు అర్జున్ ఇప్పుడు అట్లీతో ఓ చిత్రం చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అర్జున్ బర్త్ డే రోజు ఈ చిత్రాన్ని అధికారకంగా ప్రకటిస్తూ..చిత్ర బృందం ఒక వీడియో రిలీజ్ చేసింది. ఆ వీడియోతో ఈ చిత్రం ఏ స్థాయిలో నిర్మాణం జరుపుకుంటుందో మనకి అర్థమవుతుంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మ అనే కాన్సెప్ట్ తో ఈ చిత్ర కథ ఉండబోతోందనే టాక్ నడుస్తుంది. అల్లు అర్జున్ కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ పై అగ్ర నిర్మాత కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు.జులై చివరి వారం లేదా ఆగస్టు ఫస్ట్ వీక్ లో షూట్ కి వెళ్లే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తుంది. పుష్ప సిరీస్ విజయం తరవాత ఆయనకు దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్‌ను తెచ్చిపెట్టగా, తాజా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే అల్లు అర్జున్ ముంబయిలోని మెహబూబ్ స్టూడియోలో లుక్ టెస్ట్ నిర్వహించారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రెండో లుక్ టెస్ట్ కూడా జరగనుంది. ఈ పరీక్ష కూడా ముంబయిలోనే నిర్వహించనున్నారు. ఈ టెస్ట్‌లో అల్లు అర్జున్ లుక్స్‌ని ప్రయోగాత్మకంగా పరిశీలించబోతున్నట్టు తెలుస్తుంది. ఒక లుక్‌లో హెవీ ప్రోస్తెటిక్స్ మేకప్ ఉపయోగించనున్నట్లు సమాచారం. పాత్రకు తగ్గట్టు భిన్నమైన మేకోవర్‌లను ప్రయత్నిస్తూ నటనకు కొత్త ఒరవడి ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ లుక్ టెస్ట్‌లు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అట్లీ చిత్రం కోసం అల్లు అర్జున్ మల్టిపుల్ గెటప్పులలో కనిపించబోతున్నట్లు జోరుగా ప్రచారం నడుస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రావల్సి ఉంది. అట్లీతో అల్లు అర్జున్ మొదటిసారి పనిచేయనుండటంతో ఇది అభిమానుల్లో పెద్ద అంచనాలు పెంచుతోంది. పార్లల్ యూనివర్స్ కాన్సెప్ట్ తో రూపొందుతున్న ఈ చిత్రం హాలీవుడ్ రేంజ్ లో ఉంటుందని టాక్.

# సముద్ర అంచుల్లో అందాలతో సెగలు పుట్టిస్తున్న సాక్షి మాలిక్






# ప్రభాస్ స్పిరిట్.. కల్కి బ్యూటీకి భారీ రెమ్యునరేషన్..!

రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం స్పిరిట్. యానిమల్ తర్వాత సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్రంలో ప్రభాస్ తొలిసారిగా పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించనున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్, ఆలియా భట్, రష్మికా మందన్నా సహా పలువురు తారల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఇంకా ఎవరూ ఫైనలేజ్ కాలేదు. అయితే తాజాగా వీరు కాకుండా మరో హీరోయిన్ పేరు నెట్టింట వైరలవుతోంది. బాలీవుడ్ భామ దీపికా పదుకొణెను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. అయితే స్పిరిట్ కోసం భారీగా రెమ్యునరేషన్ తీసుకోనుందని టాక్ వినిపిస్తోంది. అధికారికంగా ధృవీకరించనప్పటికీ ఈ మూవీకి దాదాపు రూ.20 కోట్ల పారితోషికం తీసుకునే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇదే నిజమైతే దేశంలోనే అత్యధిక రెమ్యునరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా దీపికా రికార్డ్ క్రియేట్ చేయనుంది. కాగా..ఇప్పటికే దీపికా కల్కి 2898 ఏడీ మూవీలో కనిపించారు. గతంలో ప్రియాంక చోప్రా, అలియా భట్ కూడా భారీ పారితోషికం తీసుకోబోతున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ ఫుల్ యాక్షన్-ప్యాక్డ్ కథగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ ఏడాదిలోనే 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ సినిమాను టీ సిరీస్ భూషణ్ కుమార్, ప్రణయ్‌రెడ్డి వంగా (సందీప్‌రెడ్డి వంగా సోదరుడు) భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై నిర్మించనున్నారు . వచ్చే ఏడాది చివర్లో స్పిరిట్లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.

# సమంత కొత్త జర్నీ.. సక్సెస్ అయినట్లేనా?



స్టార్ హీరోయిన్ సమంత కొత్త జర్నీ ప్రారంభించింది. ఇన్నాళు తన నటనతో ఆకట్టుకున్న ఈ బ్యూటీ..ఇప్పుడు నిర్మాతగా మారి మంచి సినిమాలను ప్రేక్షకులను అందించేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగా ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ స్థాపించి, 'శుభం' అనే సినిమాను నిర్మించింది. ఈ నెల 9న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి రోజు మంచి టాక్ సంపాదించుకొని బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మూడు రోజుల్లో 5.25 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమాకు పెట్టిన బడ్జెట్‌తో పోలిస్తే..ఇది మంచి నెంబరనే చెప్పాలి. ఓవరాల్‌గా ఈ చిత్రానికి రూ. 3.5 కోట్ల బడ్జెట్ అయినట్లు సమాచారం. రిలీజ్‌కి ముందే సమంత తనకున్న పలుబడితో టేబుల్ ప్రాఫిట్‌ని పొందినట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్, శాటిలైట్ హక్కులను మంచి రేటుకే అమ్మేసిందట. షూటింగ్‌కి ముందే 'జీ' సంస్థతో డీల్ కుదుర్చుకుందట సమంత. సినిమా మొత్తం ఓ సీరియల్ చుట్టు తిరుగుతుంది.. అది జీ టీవీలో ప్రసారం అయ్యే సీరియల్‌గా చూపిస్తామని 'బ్రాండింగ్'మాట్లాడుకున్నారట. ఆ తర్వాత అదే సంస్థ ఓటీటీ, శాటిలైట్ హక్కులను దక్కించుకుంది. నిజానికి ఇలాంటి చిన్న సినిమాకి రిలీజ్ ముందే బిజినెస్ జరగడం చాలా అరుదు. పెద్ద పెద్ద సినిమాలకే ఓటీటీ బిజినెస్ కావడం లేదు. సమంత ఉంది కాబట్టే.. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రిలీజ్‌కి ముందే సేల్ అయ్యాయి. ఇక రిలీజ్ తర్వాత మంచి టాక్ రావడం.. వసూళ్లు రోజు రోజుకి పెరగడంతో 'శుభం'తో సమంతకు మంచి లాభాలే వచ్చేశాయి. మొత్తానికి సమంత కొత్త జర్నీ లాభాలతోనే ప్రారంభం అయింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,